



# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 08-12-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 85 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## పోల'వరం' ఇప్పుడే పూర్తికాదు

- ఆలస్యం వల్లే వ్యయం పెరుగుతోంది
- అవినీతి ఎక్కడైనా సర్వసాధారణం
- జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్
- పోలవరం ప్రాజెక్టును సందర్శించిన పవన్
- నిర్మాణ తీరును వివరించిన ఇంజినీర్లు


పోలవరం పనులను తిలకిస్తున్న జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్

పోలవరం: ప్రాజెక్టు పనులు 2018 నాటికి పూర్తికావని, దీన్ని వచ్చే ఎన్నికల కోసం వాడుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి పవన్ కళ్యాణ్ సూచించారు. గురువారం పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన ఆయన అనంతరం మోడల్ హౌజ్‌లో మీడియాతో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టుపై తనకు పరిమితంగానే తెలుసని, అందుకనే పూర్తి అవగాహన కోసం ఇక్కడి వచ్చానని చెప్పారు. అలాగే ప్రాజెక్టు తరువాయి 2లో

## పూర్తి కావాలనే కోరుకుంటున్నాను

- అఖిలపక్షంకన్నా కేంద్ర బాధ్యతే ఎక్కువ
- పోలవరంపై శ్వేతపత్రం ఎందుకు?
- నిర్మాణ వ్యయం పెరిగితే.. పునరావాసం ఖర్చూ పెరుగుతుంది
- ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు



అమరావతి: పోలవరం త్వరగా పూర్తికావాలని ఏపీ ప్రజలు ఆత్రుతతో ఎదురు చూస్తున్నారని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అఖిల పక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాల్సిన అవసరం లేదని తరువాయి 2లో

# టియు 142 సేవలు అమోఘం

### రాష్ట్రపతి చేతుల మీదుగా యుద్ధవిమాన మ్యూజియం ప్రారంభం

### 29 ఏళ్లపాటు విశేష సేవలందించింది

### విశాఖ మణిహారంలో మరో కలికి తురాయి


యుద్ధ విమాన మ్యూజియం సందర్భంగా భారత రాష్ట్రపతి కోవింద్ దంపతులతో గవర్నర్, సీఎం, కేంద్ర మంత్రి తదితరులు

విశాఖపట్నం: విశాఖ మణిహారంలో మరో కలికితురాయి భారత నౌకాదళ పరాక్రమాన్ని చాటిచెప్పి 29 సంవత్సరాలు దేశరక్షణలో సేవలందించి, నిష్క్రమించి భావితరాలకు మ్యూజియంగా రూపుదిద్దుకున్న టియు 142 యుద్ధ విమాన మ్యూజియంను భారత రాష్ట్రపతి గౌరవ రామ్‌నాథ్ కోవింద్ ప్రారంభించారు. గురువారం సాయంత్రం ఆర్‌కె బీచ్‌లో ఆంధ్రా యూనివర్సిటీ, ఉడా సహకారంతో పర్యాటక శాఖ రూ. 10 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకున్న యుద్ధ విమాన మ్యూజియంను రాష్ట్రపతి జాతికి అంకితం చేశారు. అనంతరం రాష్ట్రపతి ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియం లోపల భాగాన్ని సుమారు 35 నిముషాలపాటు తరువాయి 8లో


భారత రాష్ట్రపతి గౌరవ రామ్‌నాథ్ కోవింద్ దంపతులకు విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలుకుతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.


భారత రాష్ట్రపతి కోవింద్ దంపతులకు విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న భారత నావికాదళాధిపతి అడ్మిరల్ సునీల్ లాంబా, తదితరులు

## ఎంతటి వారికైనా భక్తి ముక్తి నిస్తుంది

**కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు**

సింహాచలం : సింహాద్రిపై కొలువుతీరిఉన్న వరహాలక్ష్మీనృసింహ స్వామివారి అభివృద్ధి పనులను అనువంశిక ధర్మకర్త, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి పి అశోక్ గజపతిరాజు పరిశీలించారు. ముందుగా కొండపైన ఆలయ పరిసరప్రాంతాలు, సత్తమ్మతల్లి గుడి పరిసరప్రాంతం, కొండక్రింద కృష్ణాపురం గోశాల తదితర ప్రాంతాలన్నీ సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అలయ కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ మేము ఆదేశించిన అభివృద్ధి పనులన్నీటి వివరాలు, పనులు ఎంతవరకు జరిగాయి అన్న విషయాలను ఎప్పటికప్పుడు మాతో చర్చలు జరుపుతున్నారన్నారు. అదేవిధంగా ఇంకా భక్తులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయమని ఆదేశించటం జరిగిందన్నారు. అదేవిధంగా కృష్ణాపురం గోశాలను ఎంతో అద్భుతంగా తీర్చి దిద్దుతున్నారన్నారు. తరువాయి 2లో

## డ్రోన్ సరిహద్దు దాటింది

- చైనాకు ముందే చెప్పాం: భారత్
- సాంకేతిక కారణాల వల్లే భూభాగం దాటింది
- రక్షణశాఖ ప్రకటన



ఢిల్లీ: చైనా గగనతలంలోకి భారత డ్రోన్ వెళ్లిందని వస్తున్న వార్తలపై రక్షణ శాఖ స్పందించింది. ఆ వార్త నిజమేనని, సాంకేతిక కారణాల వల్లే అలా జరిగిందని పేర్కొంది. సాధారణ శిక్షణలో ఉన్న భారత్‌కు చెందిన మానవరహిత వైమానిక వాహనం (యూఏవీ) ఒకటి ఇటీవల సాంకేతిక కారణాల వల్ల గ్రౌండ్ కంట్రోల్ విభాగంతో సంబంధాలు కోల్పోయింది. దీంతో సిక్కిం సెక్టార్ తరువాయి 2లో

## తప్పిదాలు పునరావృతం కారాదు

### నోట్ల రద్దు నిర్ణయం సరియైనది కాదు

### ఉద్యోగ నియామకాలు జరగాలి

### మోదీకి మన్మోహన్ సలహా



న్యూఢిల్లీ : మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గొప్ప ఆర్థికవేత్త అనే విషయం అందరికీ తెలిసిందే. ఆయన ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఓ సలహా ఇచ్చారు. గుజరాత్ శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ తరువాయి 2లో







## ఆధార్‌పై వచ్చేవారం విచారణ

ఢిల్లీ: వివిధ ప్రభుత్వ సేవలకు, సంక్షేమ పథకాలకు ఆధార్ సంఖ్యను అనుసంధానం చేసుకోవడం తప్పనిసరి చేయడాన్ని సవాలు చేస్తూ వేసిన వ్యాజ్యాలపై వచ్చే వారం సుప్రీం కోర్టులో విచారణ జరగనుంది. ఐదుగురు సభ్యులతో కూడి రాజ్యాంగ ధర్మాసనం వచ్చే వారం ఈ పిటిషన్లపై విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు గురువారం వెల్లడించింది. అయితే ఈ సందర్భంగా ఆధార్‌ను అనుసంధానం చేసుకునేందుకు గడువును వచ్చే ఏడాది మార్చి 31 వరకు పొడగించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది.

ఆధార్ అనుసంధానంపై ప్రస్తుతం ఉన్న డిసెంబర్ 31 గడువును 2018 మార్చి 31 వరకు పొడిగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇప్పటికే కేంద్రప్రభుత్వం సుప్రీంకోర్టుకు తరువాయి 2లో

### టేకిట్ ఈజీ


పోల'వరం'
ఇస్తున్నట్టా!? లేనట్టా!?
ఏ సంగతీ తేల్చడం లేదు సార్!!

## పేదలకు సొంతిల్లు తెదేపా లక్ష్యం



- జపాన్ సంస్థ ప్రతినిధులతో లోకేశ్ భేటీ

అమరావతి: జపాన్‌కు చెందిన కుని ఉమి ఎస్సెట్ మేనేజ్‌మెంట్ సంస్థ ప్రతినిధులతో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. అమరావతిలో పెట్టుబడులు పెట్టడానికి ఆ సంస్థ ముందుకొచ్చింది. సచివాలయం పరిసర ప్రాంతాల్లో తరలించగలిగే పెవిలియన్ ప్రాజెక్ట్ నిర్మాణం, తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణం, ఐటీ స్పేస్ నిర్మాణం, నెక్ట్స్ జనరేషన్ ఆటో ఎలెక్ట్రిక్ వెహికల్ మోడల్ సిటీ నిర్మాణానికి ఈ సంస్థ ముందుకొచ్చినట్లు సమాచారం. ఆధునాతన వసతులు, మౌలిక వసతులతో పేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని లోకేశ్ వారికి తెలిపారు. గృహ సదుపాయంతో కూడిన ఐటీ పార్కుల అభివృద్ధి కోసం ఐఐటీ పాలసీ తీసుకొచ్చామని తెలిపారు.

# రాష్ట్రపతి కోవింద్‌కు స్వాగత చిత్రావళి

























# మహిళా సాధికారతే ధ్యేయం

- సత్య ఫంక్షన్ హాలులో మహిళా చైతన్య సదస్సు
- మహిళా మొర్చ ఇన్‌చార్జి దగ్గుబాటి పురందేశ్వరి




నర్సీపట్నం : మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పయనిస్తున్నారని మాజీ కేంద్ర మంత్రి, భారత జాతీయ మహిళా మొర్చ ఇన్‌చార్జి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. గురువారం రూరల్ జిల్లా మహిళా మొర్చ అధ్యక్షురాలు శీరంరెడ్డి సావిత్రికుమారి అధ్యక్ష తన ఆర్డీవో బంగ్లా ఎదురుగా ఉన్న సత్య ఫంక్షన్ హాలులో మహిళా చైతన్య సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పురందేశ్వరి మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవానికి సంబంధించి మరుగుదొడ్ల నిర్మాణానికి ఇప్పటివరకు పాలించిన ఏ ప్రభుత్వం చేయని విధంగా మరుగుదొడ్ల నిర్మాణానికి జనవరి ఒకటో తేదీన ఎర్రకోట పై శపథం చేసిన ప్రధానమంత్రి ఆదిశగానే అడుగులు వేస్తున్నారన్నారు. దేశంలో బహిరంగ మల విసర్జన ఉండకూడదనే సంకల్పంతో ఆయన ఉన్నారన్నారు. అలాగే దేశంలో ఏడు కోట్ల మందికి పైగా మహిళలు నేడు బ్యాంకింగ్ రంగంలో జన్‌ధన్ ఖాతాలు తెరిచి చిరు వ్యాపారాలను చేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలబడ్డారంటే అది మోదీ చలవేనన్నారు. మహి ళల ఆర్థికాభివృద్ధికి ముద్ర యోజన రుణాల పేరిట రూ.50 వేల నుంచి 10లక్షలు వరకు రుణాలు ఇస్తూ వారిని ముందుకు నడిపిస్తున్న ఘనత బీజేపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు వచ్చే నిదులలో సింహభాగం నిధులు కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని దానిని ప్రతీ ఒక్కరూ గుర్తించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారానికి మీడియా సహకరించటం లేదని కావున ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో మహిళా మొర్చ రాష్ట్ర అద్యక్షురాలు శరణాల మాలతీరాణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి, కార్యదర్శి పావని, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వడ్డాది వరలక్ష్మి, పద్మ, అమ్మ ట్రస్ట్ నిర్వాహకురాలు సుమ, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కాళ్ల సుబ్బారావు, దళిత మొర్చ జిల్లా అధ్యక్షులు కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## పోల'వరం' ఇప్పుడే పూర్తికాదు

నిర్మాణంలో జరుగుతున్న అవకతవకలను పరిశీలించడానికి వచ్చానన్నారు. ధవళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన సమయంలోనే సర్ ఆర్థర్ కాటన్ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ప్రస్తావనను తీసుకొచ్చారని పవన్ గుర్తుచేశారు.

పోలవరం ప్రాజెక్టు అనేది ఓ ఒక్క ప్రభుత్వానిదో, పార్టీదో కాదు. ఇది బ్రిటిష్ ఇండియాలో ప్రారంభించిన ప్లాన్. ఒక ప్రాజెక్టును నిర్మించేటప్పుడు నిర్వాసితులకు పునరావాస కార్యక్రమాలు సరిగా జరగవు. కొంత మంది తమ జీవితాలను త్యాగం చేయాల్సి వస్తుంది. నిర్వాసితులకు పునరావాసం కల్పించడం కూడా చాలా ముఖ్యం. అందుకే పోలవరం నిర్వాసితులకు పునరావాసం ఎలా కల్పిస్తున్నారో కూడా పరిశీలించడానికి వచ్చాను. పోలవరం చాలా పెద్ద ఇంజనీరింగ్ ప్రాజెక్ట్. చాలా కష్టమైన, టెక్నికల్‌గా చాలెంజింగ్ ప్రాజెక్ట్. మంచి, చెడుకు సంబంధంలేకుండా ఒక ఆబ్జెక్ట్‌గా దీన్ని చూడదలుచుకున్నాను అని పవన్ వెల్లడించారు.

**ఆలస్యం వల్లే వ్యయం పెరుగుతోంది**

పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదోవ పట్టించారని బీజేపీ ప్రభుత్వం నిధులు ఇవ్వడం ఆపేసిందని పవన్ చెప్పారు. అయితే దీనిపై వివరాలు సేకరించానని, రూ.13వేల కోట్లు ప్రాజెక్టు నిర్మాణానికి.. మరో రూ.3వేల కోట్లు పునరావాసానికి కేటాయించారన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి అనుకున్న ఖర్చు 2014 నాటికి అనేక పరిస్థితుల కారణంగా రూ.25వేల కోట్లకు చేరింది. ప్రభుత్వాలు సరైన సహకారం అందించకపోవడం వల్లే ఖర్చు ఇంతగా పెరిగిపోయింది. 1950ల్లో రూ. 125 కోట్ల వ్యయంతో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు నేడు రూ.25వేల కోట్లకు చేరింది. భవిష్యత్తులో ఇది రూ.60వేల కోట్లకు చేరుతుందని అంటున్నారు అని పవన్ వివరించారు.

**అవినీతి సర్వసాధారణం**

ఇంత పెద్ద ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు, అవినీతి జరగడం సర్వసాధారణమని.. ఇది అందరికీ తెలిసిన విషయమేనని పవన్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి సందేహం వచ్చినప్పుడు దాన్ని నివృతి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. తానెవరిపైనా ఆరోపణలు చేయడం లేదని, ఒకవేళ అవకతవకలు జరిగుండకపోతే ఆ విషయాన్ని కేంద్రానికి చెప్పవచ్చుకదా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని పవన్ ప్రశ్నించారు. మీరు నీళ్లు నములుతుంటే కేంద్ర ప్రభుత్వానికి బలమే వస్తుంది కానీ.. ఈ ప్రాజెక్టు మాత్రం ముందుకు వెళ్లదు. ప్రాజెక్టు లెక్కలపై తెలుగుదేశం ప్రభుత్వం శ్వేత పత్రాన్ని విడుదల చేయాలి. దీనిపై అఖిలపక్షాన్ని ఏర్పాటు చేయాలి. లేదంటే దీని ప్రభావం మీకు 2019 ఎన్నికల్లో కనిపిస్తుంది అని పవన్ హెచ్చరించారు.

**పోలవరం ప్రాజెక్టును సందర్శించిన పవన్**
**నిర్మాణ తీరును వివరించిన ఇంజినీర్లు**

సినీనటుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ గురువారం పశ్చిమగోదావరి జిల్లాలో నిర్మితమవుతున్న పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. రాజమహేంద్రవరం నుంచి కారులో పోలవరం చేరుకున్న పవన్‌కు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం హిల్ వ్యూ నుంచి పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు సాగుతున్న తీరును ఎస్‌ఈ వి.రమేష్‌బాబు ఆయనకు వివరించారు. స్పిల్‌వే, డయా ఫ్రంవాల్ నిర్మాణం, ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ డ్యాం, నిర్మాణాల్లో ప్రగతిని ఇంజినీర్లు వివరించారు. పవన్ పర్యటన పురస్కరించుకొని పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో ఆయన వ్యక్తిగత భద్రతా సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

**అభిమానులు అదే వరుస**

పవన్ పోలవరం చేరుకున్నప్పట్నుంచీ ఆయన అభిమానులు నినాదాలు చేస్తూనే ఉన్నారు. సీఎం సీఎం అంటూ గట్టిగా అరవడంతో పవన్ అసంతృప్తికి గురయ్యారు. ఇక్కడకు పనిమీద వచ్చానని, అలాంటి నినాదాలు చేయొద్దని వారించారు. అయినా అభిమానులు నినాదాలు చేస్తూనే ఉన్నారు.

## డ్రోన్ సరిహద్దు దాటింది

వద్ద వాస్తవాధీన రేఖను దాటింది అని రక్షణశాఖ వెల్లడించింది. అయితే భారత సరిహద్దు భద్రతా సిబ్బంది దీనిపై వెంటనే చైనా దళాలకు సమాచార మిచ్చాయి. యూఏవీ ఎక్కడుందో గుర్తించాలని కోరాయి. చైనా అధికారులు కూడా స్పందించి వివరాలను పంపారు. ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నాం. ప్రొటోకాల్‌ను దృష్టిలో పెట్టుకుని విచారిస్తున్నాం అని రక్షణ శాఖ తెలిపింది. అయితే ఆ వాహనం కూలిపోయిందా లేదా అన్నదానిపై మాత్రం రక్షణ శాఖ స్పష్టత ఇవ్వలేదు.

భారత్‌కు చెందిన ఒక డ్రోన్ తమ గగనతలంలోకి వచ్చిందని చైనా అధికారిక మీడియా బుధవారం వెల్లడించిన విషయం తెలిసిందే. చైనా ప్రాదేశిక సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించేలా భారత్ చర్య ఉంది. దీనిపై మేం తీవ్ర అసహనం, అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాం అని చైనా ఆర్మీ అధికారి జాంగ్ షౌలీ ఈ సందర్భంగా ఆరోపించారు.

## తప్పిదాలు పునరావృతం కారాదు

గెలుపు కోసం ఆయన ప్రచారం చేస్తున్నారు. గురువారం ఆయన రాజ్‌కోట్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. పెద్ద నోట్ల రద్దు వంటి తప్పిదాలు భవిష్యత్తులో జరగకుండా చూసుకోవాలి అన్నారు. ఆయన గతంలో పెద్ద నోట్ల రద్దును వ్యవస్థీకృత దోపిడీ, భారీ విధ్వంసం అని అభివర్ణించిన సంగతి తెలిసిందే.

పెద్ద నోట్ల రద్దు సందర్భంగా భారీ ఎత్తున నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకున్నారని గురువారం ఆయన ఆరోపించారు. పెద్ద నోట్ల రద్దు నిర్ణయం వల్ల లక్షలాది ఉద్యోగాలను నష్టపోయినట్లు తెలిపారు. కొత్త ఉద్యోగాల సృష్టి జరగలేదన్నారు. తన ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలేవీ ప్రజలను బాధించలేదని గుర్తు చేశారు.

## ఆధార్‌పై వచ్చేవారం విచారణ

విన్నవించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా మరోసారి ఆ విషయాన్ని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ న్యాయస్థానానికి వెల్లడించారు. అయితే మొబైల్ నంబర్లకు మాత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 6 వరకే చివరి తేదీ అని.. ఆ గడువును పొడగించట్లేదని అటార్నీ జనరల్ తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటివరకు ఆధార్ కార్డు తీసుకోనివారిపై ఎలాంటి చర్యలు చేపట్టబోమని వేణుగోపాల్ స్పష్టం చేశారు.

## పూర్తి కావాలనే కోరుకుంటున్నాను

చంద్రబాబు తేల్చిచెప్పారు. పోలవరంపై అఖిలపక్షం చేయాల్సిందాని కంటే.. కేంద్రం చేయాల్సిందే ఎక్కువ ఉందన్నారు. పోలవరంపై శ్వేతపత్రం ఎందుకు అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టుపై త్రిసభ్య కమిటీ భేటీ కాబోతోందని ఆయన తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణానికి అన్ని రకాల ఆలోచనలు చేస్తున్నామని, ప్రాజెక్టు నిర్మాణం ఏ మాత్రం జాప్యమైనా అంచనాలు పెరిగిపోతాయని చెప్పారు. పోలవరం నిర్మాణం ఖర్చు రెండింతలు అయితే... పునరావాస ప్యాకేజీ పదింతలు పెరిగిందని చంద్రబాబు చెప్పారు.

## ఎంతటి వారికైనా భక్తి ముక్తి నిస్తుంది

గడచిన ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులమీదుగా ప్రారంభించిన సోలార్ ప్లాంట్ వలన ఇప్పటికి దేవస్థానము విధ్యుత్ అవసరాలు నిమిత్తం ఖర్చుఅయిన విధ్యుత్ పోను దేవస్థానానికి తిరిగి రూ.5 లక్షల రూపాయిలు ఆదాయం వచ్చిందని తెలియజేసారు. మా చిన్ననాటి రోజుల్లో అంటే మాకు 7 సంవత్సరాల వయస్సులో మా తండ్రిగారైన పివిజి రాజావారు మెట్లమార్గంలో ఉన్న గుహలు రెండు ఉండేవి అవి మరలా చూద్దామని కోరిక కలిగిందన్నారు. ఆ గుహలో స్వాములు తపస్సు చేసేవారని గుర్తుకు వచ్చి ఈ గుహలను చూద్దామని అన్నారు. అప్పట్లో మాతండ్రిగారు 21 రోజులు ఇక్కడ మౌనవ్రతం చేశారని గుర్తు అనే తెలిపారు. అయన వెంట కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్, డిఇ మళ్ళీశ్వరరావు, ఎఇ రాంబాబు, ఇతర అధికారులు, సూపరిండెంట్లు, ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## భూసార పరీక్షలు తప్పనిసరి - వ్యవసాయాధికారి విజయలక్ష్మి

కొయ్యూరు : రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి విజయలక్ష్మి సూచించారు. కొమ్మిక గ్రామంలో రైతులకు సూక్ష్మ పోషకాలు వాడకం, భూసారాన్ని పెంపొందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఒ మాట్లాడుతూ భూసారాన్ని పెంపొందించే జనుము, జీలుగు, పిల్లిపెసర వంటివి వేసుకోవాలన్నారు. సాయిల్‌హెల్త్ కార్డు ప్రకారం ఎరువులు వేసుకోవాలన్నారు. సూక్ష్మ పోషకాలైన జింక్, జిప్సమ్ విధిగా వాడాలని ఆమె సూచించారు. రసాయనిక ఎరువుల వాడకం ఎక్కువ కావడంతో భూమి సారాన్ని కోల్పోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఇఒలు భారతి, కృపామణి, రాజారావు, సత్తిబాబు, కొమ్మిక సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు ఉన్నారు.

## ఎట్టకేలకు బిఎన్‌రోడ్డుకు మరమ్మతులు

రోలుగుంట : భీమునిపట్నం నర్సీపట్నం(బిఎన్‌రోడ్డు) రహదారికి ఎట్టకేలకు గుత్తేదారుడు మరమ్మత్తులు చేపట్టారు. అధికారులు ఇచ్చిన ఆదేశాలతో యుద్ధ ప్రాతిపదికన పనులకు శ్రీకారం చుట్టారు. దీంతో ఈ రోడ్డులో రాకపోకలకు అవస్థలు తొలిగాయి. బిఎన్‌రోడ్డులో నర్సీపట్నం నుండి చోడవరం వరకూ సుమారు నాలుగు కిలో మీటర్ల మేర రహదారి అధ్వాన్నంగా తయారైంది. దీనిపై పాలకులు స్పందించి రూ.80లక్షలు మంజూరు చేశారు.

# గ్రేటర్ విశాఖ నగర సమితి మహాసభలు-2017ను జయప్రదం చేయండి

## -సిపిఐ నగర సమితి




గాజువాక: డిసెంబర్ 9,10వ తేదీలలో నగరంలోని శివాజీ పార్కు ఏదురుగా ఉన్న సవేరా పంక్షన్‌లో నిర్వహించు సి.పి.ఐ

గ్రేటర్ విశాఖ నగర సమితి 24వ మహా సభలు-2017ను జయప్రదం చేయాలని సి.పి.ఐ గాజువాక ప్రతినిధులు ప్రచారం చేపట్టారు. ఈ మేరకు గురువారం ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సభకు సుమారు 300మంది ప్రతినిధులు పాల్గొం టారని తెలిపారు. విశాఖ నగరంలోని ప్రజలు ఏదుర్కొంటున్న పలు సమస్యలపై సి.పి.ఐ గ్రేటర్ విశాఖ నగర సమితి రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. విశాఖరైల్వే జోన్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నగర సమితి సభ్యులు పి.దుర్గారావు, అప్పారి విష్ణుమూర్తి, కె.పోలారావు, కె.ప్రకాశరావు, దేముడు, రాము, తదితరులు పాలొన్నారు.

# ఆర్టీసి పార్శిల్ సేవలు మరింత విస్తృతం

యలమంచిలి రూరల్ : ఈ ఏడాది 50కోట్ల ఆదాయం లక్ష్యంగా ఆర్టీసి పార్శిల్ విభాగం సేవలను రాష్ట్రంలో విస్తృతం చేస్తామని విజయనగరం జోన్ డిప్యూటీ ఛీఫ్ ట్రాఫిక్ మేనేజర్ బి.అప్పలనాయుడు అన్నారు. యలమంచిలిలోని ఆర్టీసి పార్శిల్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. పరిసరాల్లోని వ్యాపారులతో మాట్లాడి ఆర్టీసి పార్శిల్ సేవలను వివరించాలని స్థానిక కంట్రోలర్‌కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ సంవత్సరం 50కోట్ల ఆదాయం ఆర్టీసికి సమకూరే విధంగా పార్శిల్ విభాగం సేవలను మరింతగా విస్తృతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆశించిన లక్ష్యాన్ని సాధించే దిశలో సంస్థ ఉందని, వచ్చే ఏడాదికి మరింత పురోగతి సాధించేలా మరెన్ని సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు.


**ignou THE PEOPLE'S UNIVERSITY — INDIRA GANDHI NATIONAL OPEN UNIVERSITY — Visakhapatnam Regional Centre** — ఇగ్నో

**ADMISSION NOTIFICATION FOR JANUARY 2018 CYCLE**

**ONLINE ADMISSION**

**P.G. Programmes** **M.A:** ● English ● Hindi ● History ● Economics ● Philosophy ● Public Administration ● Extension & Development Studies ● Political Science ● Sociology ● Distance Education ● Rural Development ● Tourism Management ● Gandhi & Peace Studies ● Gender & Development Studies. ● **M.Com** ● **MSW & many more...**

**Degree Programmes** ✦ B.A. ✦ B.Com ✦ B.Sc ✦ BLIS ✦ BSW ✦ BTS

**P.G. Diploma / Diploma / P.G. Certificate / Certificate Programmes**
● Urban Planning & Development ● Applied Statistics ● Aquaculture ● Critical Care Nursing ● Journalism & Mass Communication ● Agriculture Policy ● Disaster Management ● Human Rights ● Tourism Studies ● International Business Operations ● Teaching of English ● Rural Development ● Nutrition & Health Education ● Women Empowerment & Development ● Business Skills ● Guidence ● Nutrition & Child Care ● Environmental Studies ● Functional English ● Food & Nutrition ● HIV & Family Education ● Educational Management & Administration ● APDF ● BPP & Many more

**Admission Form to be filled online at https://onlineadmission.ignou.ac.in/admission/**

**OFFLINE ADMISSION**

**Direct entry to Management Specialisation PG Diplomas in** ● Human Resource Management ● Finance Management ● Operations Management ● Marketing Management ● Financial Markets Practice. Download free prospectus from IGNOU website and submit filled in application at Regional Centre, Visakhapatnam. **Any Graduate eligible without Entrance Test.**

**Other Programmes** M.A. Education, MBA (Banking & Finance), Specialised B.Com and M.Com also offered in collaboration with the ICAI, ICSI for Company Secretary, Chartered Accountant & Cost Accountant candidates. Prospectus available at Regional Centre & Study Centres.

For more details contact: **IGNOU Regional Centre**, 2nd Floor, VUDA Complex, Ushodaya Junction, MVP Colony, Visakhapatnam-17, **Ph:0891-2511200/300/400, Cell: 84 990 844 28,** visit website: **www.ignou.ac.in** or **www.rcvishakhapatnam.ignou.ac.in**

**Study Centres:** **Dr. L. Bullayya College**, Visakhapatnam, Ph: 0891-2746293; **MVR College**, Gajuwaka, Ph: 9866661136; **Ideal College**, Kakinada, Ph: 0884 -2358515; **Government Arts College**, Rajahmundry, Ph: 0883-2433002; **SKBR College**, Amalapuram, Ph: 9441208805; **Government Degree College**, Tuni, Ph: 94900 58322; **SGCSR College**, Rajam, Ph: 9491816025; **MRPG College**, Vizianagaram, Ph: 7730084080; **AMAL College**, Anakapalli Ph: 9985481837. **Regional Director**

**Last Date for submission of form is 31.12.2017 | www.ignou.ac.in**


### విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి

# ప్రతి జిల్లాలోని సదస్సుల ఏర్పాటు

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రతి నెల ప్రతి జిల్లాలోని సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ వినియోగ సమస్యల పరిష్కార వేదిక(సిజిఆర్ఎఫ్) ఛైర్ పర్సన్, విశ్రాంతి జడ్జి దుంపల ధర్మారావు పేర్కొన్నారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు సంబంధించిన వివరాలను ఈ సదస్సులలో నేరుగా పాల్గొని ఛైర్ పర్సన్ సిజిఆర్ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చునని, అలాగే విశాఖపట్నం సీతమ్మధారలో సిజిఆర్ఎఫ్ కార్యాలయానికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి, విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. ఈ సదస్సులో ఛైర్‌పర్సన్ దుంపల ధర్మారావుతో పాటు సిజిఆర్ఎఫ్ కమిటీ సభ్యులు కె.బాలజీ, టెక్నికల్ సభ్యులు పి.వి.రమణారావు, స్వతంత్ర్య సభ్యులు బాలాజీ ప్రసాద్ పాండే పాల్గొంటారు.

# భవిత సెంటర్‌లో ప్రపంచ వికలాంగుల దినోత్సవం




భీమునిపట్నం : భీమిలిలో గల భవిత సెంటర్ లో ప్రపంచ వికలాంగుల దినోత్సవం వేడుకలు జరిగాయి ఈకార్యక్రమము కు ముఖ్య అతిదులు గా భీమిలి ఎం.పి.పి.యరబాల క్రిష్ణవేణి ,ఎం.డి.ఓ కె.హరిప్రసాదరావు , ఎం.ఇ.ఓ.బాలమణి హాజరు అయ్యారు.ఎం.పి.పి క్రిష్ణవేణి మాటలాడుతూ ఈ ప్రత్యక అవసరం కలిగిన పిల్లలను ట్రైనింగ్ చాల అవసరం మని తల్లిదండ్రులు గుర్తించి పాటసాలకు పంపించాలని వీరిపై ప్రత్యక శ్రద్ధ అవసరమని అన్నారు. ఎం.డి.ఓ కె.హరిప్రసాదరావు మాట్లాడుతూ ఈ పిల్లలో తెలివితేటలు ఉంటాయని వాటిని తల్లిదండ్రులు గుర్తించి ఆ రకంగా పిల్లలను తయారు చేయ వలసిన భాద్యత తల్లిదండ్రులు మీద వున్నదని సూచించారు.ఈ పిల్లలను చిన్నచూపు చూడకోడదని ఈ పిల్లలను నార్మల్ పిల్లలతో సమానం అని వారిని ప్రత్యక పాటసాలకు పంపించాలని సూచించారు. ఎం.ఇ.ఓ.బాలమణి మాట్లాడుతూ సర్వశిక్షా బయాన్ ద్వారా cwsn పిల్లలకు వచ్చే రాయతీ లను వివరించారు .అనతరం మండలం లో CWS పిల్లలు ఉన్న బెస్ట్ స్కూల్స్ గా గుర్తించి రాయప్పాలెం హైస్కూల్,చిప్పాడ హై స్కూల్ ,జి.ఎం.ఉ.పి బీమిలి స్కూల్ కు మేమెంటోసే అందజేశారు. ఈ IERTW లు కెజియకుమారి ,ఎస్.ఎస్.ఎస్. కుమారి సి.ఆర్.పి.లు ఫ.ఫ.ం.అ పిల్లలు, టీచర్స్,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### అచ్యుతాపురం పిహెచ్‌సి వైద్యాధికారిణిగా

# యోగిత బాల



అచ్యుతాపురం: అచ్యుతాపురం ప్రాదమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారిణిగా పి.వి.వి.యోగిత బాల గురువారం భాద్యతలు స్వీకరించారు. ఈమె తాళ్ళపాలెం ప్రాదమిక ఆరోగ్య కేంద్రం నుండి ప్రభుత్వ ఆదేశాల మేరకు బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిదులు, పిహెచ్‌సి సిబ్బంది సహకారంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామన్నారు.

### అంబేద్కర్ ఆశయ సాధనకు

# మనమందరం కృషి చేయాలి




గాజువాక : భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన, దళితవర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు మనమందరం కృషి చేయవలసిన అవసరం ఎంతైన ఉందని 63వ వార్డు తెదేపా అధ్యక్షులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత నెల్లి సాధురావు, బహుజన సమాజ్‌పార్టీ నాయకులు ప్రసాద్ గాంధీలు పేర్కొన్నారు. గాజువాక కణితి రహదారి వద్ద డా.బి.ఆర్.అంబేద్కర్ 61వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. భారత దేశం ఎన్నటికీ మరవదని అన్నారు. ఆయన అడుగుజాడలలో యువత నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరోజిని, కె.డి.యం శేఖర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఆశయాలకు

# కృషి చేయాలి



భీమునిపట్నం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 61 వ వర్ధంతి వేడుకలు భీమిలి తెలుగుదేశం పార్టీ ఆద్వర్యం లో భాగం గోపాలరావు అద్యక్షతన గణంగా జరిగాయి. ముందుగా భీమిలి డైట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తహసీల్దార్ గంగాధరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అంబేద్కర్ కోలని లలో అంబేద్కర్ విగ్రహానికి భీమిలి జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు ,ఉత్తరాంధ్ర దళిత నాయుకుడు బాగం.గోపాలరావు ,భీమిలి టౌన్ టి.డి.పి.అద్యక్షులు గంటా.నూకరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ఎడ్యుకేషన్ ద్వారా దళితులు చైతన్య వంతులు కావాలని,భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేయడంలో ఆయన చేసిన కృషి ని గుర్తు చేసుకున్నారు .ఈ కార్యక్రమం లో ప్రధానకార్యదర్శి గాడు సన్యాసినాయుడు ,పెంటపల్లి. యోగి ,కాసరపు.నాగరాజు జి.పోలిరాజు,అప్పికొండ.అప్పలనాయుడు, డక్కన్.శ్రీను, కనకల. అప్పలనాయుడు, ఆదర్శ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్.కె.కృష్ణారావు, మారోజు. సంజీవ్,కె.అప్పన్న ,కోంఢ్రు .శేఖర్ దాసరి.వెంకటెష్. తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై పర్యవేక్షణ్

భీమునిపట్నం : జి.వి.ఎం.సి.జోనల్ ఏరియా లో గల జీరుపేట, డేక్కతి పాలెం,రాజలింగం పేట, తదితర ప్రాంతాలలో భీముని పట్నం జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు పారిశుధ్యం పై పర్యవేక్షించారు సదరు ప్రాంతంలో రోడ్ ,మీద కాలువ లో వున్న చెత్త లను తొలగించవలసిందిగా సానిటేషన్ సిబ్బందిని అదేశిం చారు. జీరు పేటలో గల కాలువ పూర్తిగా పాడై పోవడం వలన సదరు కాలువ రేపర్ చేయవలసిందిగా సబందిత ఏ ఇ ని ఆదేసించారు.అనతరం అపార్ట్మెంట్స్ లో ఉంటున్న నివాసితులకు మీ ఇళ్ళలో ఉన్న చెత్త లను తడి పొడి గా వేరు చెసి మునిసిపల్ వాహనానికి ఇవ్వాలని చెప్పారు.అలాగే మలేరియా ,డెంగ్యూ రాకుండా పరిసరాలను శుభ్రం ఉంచుకోవాలని సూచించారు.

# డీసీఐ సదస్సును జయప్రదం చేయండి




విశాఖపట్నం : డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డిసిఐ)లోని మొత్తం వాటాలను ప్రయివేటు వ్యక్తులకు అమ్మాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, డిసిఐ ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా నేడు శుక్రవారం ఉదయం 10గంటలకు అఖిలపక్ష కార్మికసంఘాల ఆధ్వర్యంలో పౌర గ్రంథాలయం (బివికె కాలేజి ఎదురుగా) సదస్సు జరుగుతుంది. ఈ సదస్సుకు సిఐ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.గఫూర్, ఎఐటియుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఓబులేసు మరియు అఖిలపక్ష కార్మికసంఘాల నాయ కులు పాల్గొంటున్నారు. కావున విశాఖ కార్మికవర్గం, డిసిఐ ఉద్యో గులు పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరుతున్నాము.

# ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేయాలి

## ఐసిటిసి కౌన్సిలర్ రాజశేఖర్





ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించిన ఐసిటిసి ఎస్.రాజశేఖర్

సబ్బవరం: ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసిటియు కౌన్సిలర్ ఎస్.రాజశేఖర్ పిలుపునిచ్చారు. మండలంలోని సబ్బవరం బాలయోగి గురుకులం పాఠశాల, కళాశాలలో గురువారం విద్యార్థులకు హెచ్ఐవి మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఐసిటిసి ఎస్.రాజశేఖర్ పాల్గొని విద్యార్థులకు ఎయిడ్స్ నిర్మూలనకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఆరోగ్యం-నాహక్కు అనే నినాదంతో విద్యార్థులు భాగస్వాములు కావాలని అన్నారు. 92శాతం ఎయిడ్స్ సురక్షితం కాని లైంగిక సంబంధాల వల్ల సంక్రమిస్తుందని ఈ విషయంలో అందరూ అప్రమత్తంగా వుండాలని అన్నారు. అనంతరం విద్యార్థులచే ఎయిడ్స్ నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రామచంద్రరావు, వైద్యాధికారి సురేష్, హౌస్ సర్జన్లు, ఛైల్డ్ ఫండ్ రిసోర్స్ ఎం.రామకృష్ణ, లింకు వర్కర్ ఎం.శర్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక ప్రతినిధి పై తప్పుడు పిర్యాధు చేసిన రైస్ వ్యాపారి కృష్ణపై చర్యలు తీసుకోవాలి

## జర్నలిస్ట్ సంఘాలు



గాజువాక: నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్ ఎడిటర్ కొయిలాడ పరశురామ్‌పై గాజువాక పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేసిన బియ్యం వ్యాపారి కృష్ణపై చర్యలు తీసుకోవాలని గాజువాక జర్నలిస్టుల సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేసారు. ఈ మేరకు గురువారం జర్నలిస్టు సంఘాల ప్రతి నిధులు గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేస్తూ వినతి పత్రాన్నిచ్చారు. అనంతరం స్టేషన్ బయట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర జర్నలిస్టుల సంఘం ప్రతినిధి జర్నలిస్టు రాము మాట్లాడుతూ ఈ మద్యకాలంలో జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టేందుకు అక్రమార్కులు బరితెగించారని ఆవేదన వ్యక్తం చేసారు. వారి చేసిన చీకటి వ్యాపారాలు, అక్రమాలు, దోపిడీలు,సంఘ విద్రోహచర్యలు, తప్పుడు పనులను పత్రికల్లో ప్రచారం చేసిన జర్నలిస్టులపై దాడులు చేయడం అమానుషమని అన్నారు. గాజువాక ప్రాంతానికి చెందిన బియ్యం వ్యాపారి కృష్ణ చేస్తున్న అక్రమ బియ్యం వ్యాపారాన్ని బయట పెడుతూ పత్రికల్లో కథనం రాసిన ఎడిటర్ పరశురామ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసి తప్పుడు కేసును బనాయించడం దారుణమని అన్నారు. అంతేకాకుండా పరశురామ్‌పై దాడి చేసి కెమెరా ధ్వంసం చేసి, చంపుతానని బెదిరించడం దారుణమని, దీనిపై తక్షణమే స్పందించాలని, కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసారు. తప్పుడు పిర్యాదు చేసిన కృష్ణపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేసాయి. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఓ.ప్రసాద్, గిరిబాబు, శేషుబాబు, రామరాజు, పెదరెడ్ల ప్రకాష్ తదితరులున్నారు.

# భక్త ప్రహ్లాద అనుభవం మరవలేనిది

## సీనియర్ నటి రోజారమణి



సింహాచలం : సింహాద్రిపై కొలువై ఉన్న వరహాలక్ష్మీనృసింహ స్వామివారిని ప్రముఖ సీనియర్ నటి రోజారమణి చక్రపాణి దంపతులు గురువారం దర్శించుకున్నారు. ముందుగా వీరు కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. బేడా ప్రదక్షణ చేసి స్వామివారికి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. సహాయ కార్యనిర్వాహణాధికారి ఆర్వివిఎస్స్ ప్రసాద్ స్వామివారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. తరువాత ఆలయ ప్రాంగణంలో ఉన్న ప్రహ్లాద విగ్రహానికి తులసీ మాల వేసి ప్రణామం చేశారు. పిదప ఆమె మాట్లాడుతూ మేము 50 సంవత్సరాల క్రితం భక్తప్రహ్లాద చిత్రంలో ప్రహ్లాదునిగా నటించటం మా పూర్వజన్మ సుకృతం అన్నారు. మాకు షార్ట్ ఫిలిమ్స్ తీయాలని కోరిక ఉందన్నారు. 'జీవము నీవే కదా.. దేవా' అంటూ భక్తప్రహ్లాద చిత్రంలో అలరించిన చిన్నారిని నేటికీ మరవలేను అన్నారు. ఆ చిన్నారి బాలుడు కాదు, బాలిక అని తెలియడంతో అందరూ నివ్వెరపోయారు. నటనతోనే గాక 500 సినిమాలకు డబ్బింగ్ ఆర్టిస్టుగా కూడా ప్రతిభను చాటిన మహిళామణి రోజా రమణి. నాకు ఇటీవల బాగా నచ్చిన సినిమాల్లో పెళ్లిచూపులు అంటే నాకు ఇష్టం. అంటే ఆ సినిమా హిట్ అయిందని నేను అనడం లేదు. ఆ కాన్సెప్ట్ కొత్తగా, డిఫరెంట్‌గా అనిపించిందన్నారు.

# విజయభాను సంపాదకీయం

## అధ్యక్షపీఠంపై రాహుల్!

ఎట్టకేలకు రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని స్వీకరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి రాహుల్ గాంధీ ఎన్నిక లాంఛనమేననేది తెలిసిందే. రాహుల్ తప్ప మరెవరూ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో ఇక అధికారికంగా ప్రకటించడమే మిగిలింది. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వ బాధ్యతలు చేపట్టడంలో ఆశ్చర్యమేమీ లేదు. అందుకు కష్టపడవలసింది కూడా ఏమీ లేదు. కానీ నాయకుడిగా రుజువు చేసుకోవడమే ఆయన ముందున్న అతిపెద్ద సవాలు. పైగా కాంగ్రెస్ పార్టీ జవజీవాలు కోల్పోయి ఉన్నది. నాయకత్వం చుట్టూ కోట రీ రాజకీయాలు నడుస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో పార్టీని పునర్నిర్మించి, పునరుజ్జీవింప చేయడం సాధారణ విషయం కాదు. కాంగ్రెస్ పార్టీలో నెహ్రూ కుటుంబానికి ఉన్న పట్టు మూలంగా రాహుల్ గాంధీ నాయకత్వ బాధ్యతలు ఎప్పుడో చేపట్టవలసింది. కానీ నాయకులలకు సహజంగా ఉండే ఆసక్తి రాహుల్ గాంధీ ప్రదర్శించలేదు. ఆయనలో అంతటి పరిణతి ఉన్నట్టు కూడా కనిపించలేదు. ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా రాహుల్ గాంధీ పెద్దరికాన్ని ప్రదర్శించడం మొదలు పెట్టినప్పటి నుంచి వరుసగా వైఫల్యాలు ఎదురయ్యాయి. సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదా కూడా పొందలేకపోయింది. ఉత్తరప్రదేశ్ ఎన్నికల వ్యూహాన్ని, ప్రచార బాధ్యతను తన నెత్తి మీద పెట్టుకున్నారు. యూపీలో ఘోర పరాజయం ఆయన ప్రతిష్ఠను మరింత దిగజార్చింది. పార్టీ శ్రేణులు ఆయనపై నమ్మకాన్ని కోల్పోయాయి. గుజరాత్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆశ పెట్టుకున్నది. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ, రాష్ట్ర నాయకత్వ బలహీనత, పాటీదార్ల ఉద్యమం మొదలైన కారణాల వల్ల బీజేపీ నెగ్గురాలేదేమో అనే ఆశ తప్ప, కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని ఆ పార్టీ శ్రేణులే నమ్మడం లేదు. ఇటువంటి క్లిష్ట పరిస్థితిలో రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపడుతున్నారు. సోనియా గాంధీని కూడా లెక్కిస్తే కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని చేపట్టిన నెహ్రూ కుటుంబానికి చెందిన ఆరవ నేత రాహుల్. జవహర్ లాల్ నెహ్రూను మొదట్లో మోతీలాల్ కుమారుడిగా చెప్పుకునేవారు. అటువంటిది ఆయన తొలి ప్రధానిగా దేశానికి దిశానిర్దేశం చేసి తనకంటూ స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. ఇక ఇందిరాగాం ధీ నెహ్రూ మరణించే నాటికి రాజకీయాల్లో స్థిరపడినా, ప్రధాని పదవిని చేపట్టడానికి ఎంతో చాకచక్యాన్ని ప్రదర్శించారు. ప్రధాని పదవిని చేపట్టిన తరువాత ఉక్కు మహిళగా ప్రపంచవ్యాప్త గుర్తింపును పొందారు. కానీ రాహుల్‌లో అంతటి చతురత లోపించింది. విదేశీ వనితగా విమర్శలను ఎదుర్కొన్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేజిక్కించుకొని పార్టీని మళ్ళా అధికారంలోకి తేవడంలో సోనియా ఎంతో రాజనీతి ని ప్రదర్శించారు. కానీ ఆ స్థాయిలో రాజనీతిజ్ఞతను రాహుల్ ప్రదర్శించలేకపోతున్నారు. రాహుల్ గాంధీ అధ్యక్ష పదవిని చేపడుతున్నప్పటికీ, దేశంలో అదొక ప్రాధాన్యమున్న వార్త గా మారలేదు. ఇది రాజకీయాలలో కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి ఉన్న స్థానాన్ని సూచిస్తున్నది. 2004లో అమేథీ లోక్‌సభ స్థానానికి పోటీ చేయడం ద్వారా క్రియాశీల రాజకీయాల లో ప్రవేశించినప్పటి నుంచి ఆయనను ప్రజలు గమనిస్తున్నారు. ఈ పదమూడేండ్ల కాలంలో ఆయన వ్యవహారసరళి మూలంగా ప్రజలకు ఆయన నాయకత్వం పట్ల ఆసక్తి పోయింది. కాంగ్రెస్ పార్టీ బలహీనపడి పోవడం కూడా ఈ అనాసక్తికి కారణం. ప్రాంతీయ రాజకీయపక్షాలు బలపడే క్రమంలో కాంగ్రెస్ రాజకీయాలు అప్రధానమైపోయాయి. విశాలమైన భారత దేశంలో అనేక సమాజాలున్నాయి. ప్రతి రాష్ట్రంలో భిన్న పరిస్థితులు ఉన్నాయి. ఎవరి ఆకాంక్షలు వారివి. ఎవరి అభివృద్ధి దశ వారిది. ప్రాంతీయ ఆకాంక్షలను తీర్చగలిగే నాయకులు ఇప్పుడు అవసరం. అటువంటి నాయకత్వాన్ని అందించడం జాతీయపార్టీలకు సాధ్యమా అనే అనుమానం తలెత్తుతున్నది. భారతీయ సమాజాన్ని ఏకశిలా స్వరూపంగా భావించే బీజేపీ దేశవ్యాప్తంగా విస్తరించలేదు. కాంగ్రెస్ పార్టీ బలహీనపడిన కొన్ని రాష్ట్రాలలోనే నెగ్గుకు రాగలిగింది. గత సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీ వచ్చినప్పటికీ, దేశవ్యాప్తంగా అం త బలమైన పునాది కలిగి లేదు. ఒక నాయకుడిగా మోదీ స్థానం కూడా బలహీనపడ్డది. కాంగ్రెస్ పార్టీ తన బలహీనతను అధిగమించే సూచనలు కనిపించడం లేదు. రాహుల్ నాయకత్వంపై పార్టీ శ్రేణులకు, ప్రజలకు పెద్దగా ఆశలు ఉన్నట్టు కనిపించడం లేదు. అయినప్పటికీ ఆందోళన పడవలసిందేమీ లేదు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి దేశ ప్రజలు ఎంతో పరిణతిని సాధించారు. జాతీయపార్టీల స్థానంలో తమ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రాంతీయ పార్టీలను ఎన్నుకుంటున్నారు. ప్రాంతీయ నాయకులు దేశ ప్రయోజనాల విషయం వచ్చే సరికి బాధ్యతగా జాతీ య కోణంలో ఆలోచిస్తున్నారు. ప్రాంతీయ పక్షాలు సమిష్టిగా చర్చించుకొని దేశాన్ని నడిపించే దశ వస్తున్నది.

## భక్తులకు బాదంపాలు పంపిణీ



విశాఖపట్నంః కందుల నాగరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారు మార్గశిర మహెూత్సవాలు మూడో వారం సందర్భంగా భక్తులకు బాదంపాలు పంపిణీ చేసినట్లు ట్రస్ట్ చైర్మన్ కందుల నాగరాజు తెలిపారు. గురువారం బురుజుపేట కేఎస్ఆర్ జ్యూయలరీ షాపు ఎదురుగా ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కందుల నాగరాజు మాట్లాడుతూ వన్‌టౌన్ ప్రాంతంలో సుమారు 275 బంగారు దుకాణాలు ఉన్నాయని, ఇతర వర్తకులు కలసి వేలాదిగా అమ్మవారి ఆశీస్సులతో వ్యాపారాలు జరుగుతున్నాయన్నారు. అలాగే ఇక్కడ ఉన్న బంగారం అమ్మవారికి సమర్పించి ఆ తరువాత వాటిని ధరించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.

ప్రతీ సంవత్సరం కనకమహాలక్ష్మి దర్శనానికి విచ్చేసిన భక్తులకు 4000 మందికి బాదంపాలు పంపిణి చేయడం ఆనందదాయకంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరిశెట్టి శ్రీరామమూర్తి, కందుల రమాదేవి, కేదారినాధ్, బద్రీనాధ్, నళినీదేవి, కంటుముచ్చు తాతారావు, గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో చెడ్డీ గ్యాంగ్ హల్‌చల్

హైదరాబాద్: హైదరాబాద్‌లో చెడ్డీ గ్యాంగ్ ఒకటి హల్‌చల్ చేస్తోంది. దారి దోపిడి చేసి అందిన కాడిన దోచుకునే ఈ ముఠా నగరంలోకి ప్రవేశించినట్టు పోలీసులు గుర్తించారు. మియాపూర్, కూకట్ పల్లి ప్రాంతాల్లో ఈ గ్యాంగ్ తిరుగుతున్న దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలో నమోదయ్యాయి. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఓ చోరీ కేసును దర్యాప్తు చేస్తున్న కూకట్‌పల్లి పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించేటప్పుడు ఈ గ్యాంగ్ సభ్యులు ఆయుధాలతో సంచరించడం కనిపించింది. దీంతో కూకట్‌పల్లి, మియాపూర్ పోలీసులు విచారణ చేపట్టారు. చెడ్డీలు, బనియన్లు ధరించి ముఖానికి ముసుగు వేసుకున్న ఈ గ్యాంగ్‌లో నాలుగు నుంచి ఏడుగురు సభ్యులు ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు బెంగళూరు, మహారాష్ట్రలలో దోపిడీలకు పాల్పడ్డ ముఠా తాజాగా నగరంలోకి వచ్చింది. ఇండిపెండెంట్ ఇళ్లే ఈ గ్యాంగ్ టార్గెట్ అని పోలీసులు తెలిపారు.

## రైల్వే టికెట్.. అలా కొంటే ఇలా రివార్డు

దిల్లీ: నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించేందుకు రైల్వే శాఖ ప్రయాణికులకు మరో సదుపాయాన్ని కల్పిస్తోంది. నగదురహిత మాధ్యమాల ద్వారా టికెట్ కొనుగోలు చేసిన వారికి రివార్డులు ఇవ్వనుంది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంది.

ఇప్పటికే క్రెడిట్ లేదా డెబిట్ కార్డుల ద్వారా నెలవారీ ట్రావెల్ పాస్‌లను కొనుగోలు చేసిన వారికి రైల్వేశాఖ 0.5శాతం డిస్కౌంట్ అందిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీ ప్రయాణికులకు కూడా ఈ సదుపాయాన్ని విస్తరిస్తోంది. దీంతో పాటు నగదు రహిత టికెట్ల కొనుగోలుపై ఉచిత బీమా సౌకర్యం కూడా కల్పించనుంది. నగదు వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించేందుకు మేం ప్రయత్నిస్తున్నాం. అందుకే ప్రయాణికులకు ఇలాంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. వీటి వల్ల వచ్చే ఆర్థికభారాన్ని రైల్వేశాఖ భరిస్తుంది అని రైల్వేబోర్డు ఓ ఆంగ్ల మీడియాకు తెలిపింది.

పెద్దనోట్ల రద్దు నాటికి రైల్వే టికెట్లలో 20శాతం ఉన్న డిజిటల్ లావాదేవీలు ప్రస్తుతం 60శాతానికి పెరిగాయి. అంతకుముందు ఐఆర్‌సీటీసీ పోర్టల్ ద్వారానే డిజిటల్ లావాదేవీలను జరపగా.. పెద్దనోట్ల రద్దు తర్వాత నుంచి దేశవ్యాప్తంగా టికెట్ కౌంటర్ల వద్ద పాయింట్ ఆఫ్ సేల్స్ మిషన్లు ఏర్పాటుచేసింది రైల్వేశాఖ. వీటి వద్ద కార్డులతో పాటు డిజిటల్ వాలెట్ల ద్వారా కూడా టికెట్లను కొనుగోలు చేసుకునే సదుపాయం కల్పించింది.

## ఇజ్రాయెల్ రాజధానిగా జెరూసలెం



వాషింగ్టన్ : అమెరికా చరిత్రలోనే అత్యంత వివాదాస్పద అధ్యక్షుడిగా పేరొందిన డొనాల్డ్‌ట్రంప్ మరో అత్యంత వివాదాస్పద నిర్ణయం తీసుకున్నారు. పాలస్తీనా-ఇజ్రాయెల్ మధ్య దశాబ్దాలుగా నెలకొన్న చిచ్చును మరింత రెచ్చగొట్టేలా.. జెరూసలెంను ఇజ్రాయెల్ రాజధానిగా గుర్తిస్తూ బుధవారం ప్రకటన వెలువరించారు. జెరూసలెంను ఇజ్రాయెల్ రాజధానిగా గుర్తించడమనేది దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అంశమని ట్రంప్ వ్యాఖ్యానించారు. జెరూసలెంను పాలస్తీనాతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు, ఇజ్రాయెల్‌లోని యూదులు, వివిధ దేశాల్లోని క్రైస్తవులు అత్యంత పవిత్ర ప్రదేశంగా భావిస్తుంటారు. ఈ విధంగా మూడు మతస్థులకు సంబంధించిన ఈ ప్రాంతాన్ని ఇప్పుడు ఏకపక్షంగా ఇజ్రాయెల్ రాజధానిగా గుర్తించటం అంటే.. మధ్యప్రాచ్యంలో మరో తేనెతుట్టను కదుపటమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

జెరూసలెంను ఇజ్రాయెల్ రాజధానిగా గుర్తించటమేగాక, ఇప్పటికే ఆ దేశ రాజధానిగా ఉన్న టెల్‌అవీవ్‌లోని తమ రాయబార కార్యాలయాన్ని జెరూసలెంకు తరలించటానికి కూడా ట్రంప్ ఆదేశాలు జారీ చేశారని వైట్‌హౌస్ తెలిపింది. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో చెప్పిన మేరకే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా పేర్కొంది. అమెరికా నిర్ణయంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహూ నేరుగా స్పందించేందుకు నిరాకరించారు. అయితే, ఇజ్రాయెల్ ప్రభుత్వం మాత్రం ట్రంప్ నిర్ణయాన్ని స్వాగతించినట్లుగా వార్తలు వెలువడ్డాయి.

**శాంతి ప్రక్రియకు తెర దించడమే: పాలస్తీనా**

ట్రంప్ నిర్ణయంతో మధ్య ప్రాచ్యంలో శాంతి ప్రక్రియకు తెరరదించినట్లవుతుందని పాలస్తీనా స్పష్టం చేసింది. పాలస్తీనా సంస్థలు మూడు రోజుల నిరసన ప్రదర్శనలకు పిలుపునిచ్చాయి.

ట్రంప్ ఆలోచన ప్రమాదకరమని, ముస్లింల మనోభావాలను రెచ్చగొట్టినట్లవుతుందని సౌదీ రాజు సల్మాన్ హెచ్చరించారు. ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ సిసీ స్పందిస్తూ సమస్య మరింత సంక్లిష్టమవుతుందన్నారు. ట్రంప్ ప్రణాళిక చాలా ప్రమాదకరమని, పూర్తిగా రెచ్చగొట్టే పొరపాటు నిర్ణయమని ఇరాన్ అధ్యక్షుడు రౌసానీ అన్నారు.

## సమకవియం

### అందమైన జీవితం

ఆరోగ్యకరమైన ఆలోచనా ధోరణి
జీవితంలో విజయం సాధించుటకు
ఆనందమయమైన జీవనం సాగించుటకు అత్యావశ్యకం
అనారోగ్యకర ఆలోచనా విధానం ప్రగతికి చేటు
అశేష శారీరక, మానసిక వ్యాధులకు పుట్టినిల్లు
మానవ జీవితమంతా అశాంతి మయం
నిత్యం చింతలు, సమస్యలు, ఆందోళనలు
హృదయం ఒక మండుతున్న లావా
కటువైన ప్రవర్తనతో మానవ సంబంధాలన్నీ దూరం
కృషి, పట్టుదల, తపనలతో పాటు
సానుకూల ఆలోచనా దృక్పథంతో
నిత్యం ప్రశాంతంగా ఆరోగ్యకరంగా వుండే మనసుతో
ముందడుగు వేసిన నాడు
అనితర సాధ్యమైన విజయాలన్నీ మనకు స్వంతం
జీవితం ఒక విరబూసిన నందనవనం

రచన : సి. ప్రతాప్
98660 71785

## పంచాంగం

మాసం : మార్గశిర; తిథి :పంచమి ఉ.10.51; ఆశ్లేష రా.12.52; వ.మ..02.06 ల 03.36

శుక్రవారం 08-12-2017

**మేషం** : విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మర మ్మతులకు అనుకూలం.మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కార మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యో గస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవిత భాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమి కుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంత మంది మీ నుంచి ధనం లేక ఇతత్రా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అను కూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థల లోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావల సిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధా లుగా ఉంటాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

# శ్రీకృష్ణ పరమార్థ తత్త్వం

## సంకీర్తన



కురుక్షేత్ర మహాసంగ్రామంలో శ్రీకృష్ణుడు పాండవ పక్షపాతిగా నిలుస్తారు. విజయునికి గీతను బోధించి యుద్ధానికి సంసిద్ధం చేస్తాడు. వారికి విజయం చేకూరుస్తారు. తన వద్దకు అర్థియై వచ్చిన కుచేలుని అనుగ్రహిస్తాడు.

ద్వారకలో ఉన్న శ్రీకృష్ణుడిని చూసేందుకు బ్రహ్మాది దేవతలు వస్తారు. ఓ దేవదేవా మీరు భూలోకంలోకి వచ్చి 125 సంవత్సరాలు అయ్యింది. ఈ అవతారం చాలించి, ద్వాపర యుగాంతంలో వైకుంఠానికి విచ్చేయాల్సిందిగా కోరుతారు. హరి సరేనని వారిని సాగనంపుతారు.

ఆపైన కాలం సమీపించిందని గ్రహించిన శ్రీకృష్ణుడు యాదవులను ద్వారక నుంచి ప్రభాస తీర్థానికి పంపుతాడు. సరిగ్గా ఏడవ రోజున సముద్రుడు ద్వారకను ముంచివేస్తాడు. యదుక్షయం జరుగుతుంది. కలియుగం ఆరంభం అవుతుంది. అని శ్రీకృష్ణుడు ఉద్ధవునితో అంటాడు. ఈ క్రమంలో యాదవులు మధురాపాన మత్తులై ఒకరినొకరు సముద్రపు ఒడ్డున పెరిగి ఉన్న తుంగలో కొట్టుకుని మరణిస్తారు. అటు పిమ్మట బలరామకృష్ణులు వేర్వేరు తోవలలో మహాప్రస్థానాన్ని ప్రారంభిస్తారు.

శ్రీకృష్ణుడు కొంత దూరం వెళ్లి ఒక నికుంజ పొద చాటున విశ్రమిస్తాడు. ఒక వేటగాడు పొదచాటున ఉన్న ఆ దేవదేవుని చరణ కమలాలను లేడి చెవులుగా భ్రమించి బాణం వేస్తాడు. ఆపైన తను చేసిన తప్పు తెలుసుకుని బోయవాడు నిలువెల్లా వణికిపోతూ శ్రీకృష్ణుని వద్దకు వస్తాడు. అయితే శ్రీకృష్ణుడు అతడిని సముదాయించి, ప్రాణములు వదిలి వైకుంఠ పద ప్రాప్తుడయ్యాడు. శ్రీకృష్ణ పరమాత్మ 125 సంవత్సరాల 7 మాసాలు జీవించాడు. క్రీస్తు పూర్వము 3102 నిర్యాణ సంవత్సరము కాగా ఆ రోజే కలియుగము ప్రారంభం కావడం గమనార్హం.

***కలియుగ విశ్వరూపం ఏంటి?***
***పరిపాలన ఎలా ఉంటుంది.?***

కలియుగ విశ్వరూపం ఏంటి? ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే.. ఈ కథనం చదవండి. కలియుగంలో రాజులు ధర్మ, సత్య, దయా హీనులై, క్రోధ మత్సరాలలో స్త్రీలను, బాలలను హింసిస్తూ, చంపుతూ ఉంటారు.

పరధన, పరస్త్రీ లోలులై రజస్తమోగుణ రహితులై తమలో తాము కలహించుకునే పరిపాలకులనే ప్రజలు కూడా వారిని అనుసరిస్తారు.

ఫలితంగా రోజురోజుకూ ధర్మం నశింపసాగింది. ధనవంతుడే రాజవుతాడు. బలవంతుడే గుణవంతుడుగా మెప్పునందుకుంటాడు. ధనము, బలము కలిగినవాడే రాజగును. ప్రజలు అల్పాయుష్కులవుతారు. రాజులు చోరులై ప్రజలను దోపిడీ చేస్తారు.

వర్షాలు పడవు. పంటలు పండవు. భూములను ఆక్రమించి, గర్వాంధులైన నరపతులను చూసి భూమి ఫక్కున నవ్వును. ఈ భూమికి తామే నాథులమని విర్రవీగే వారిని మోహమున పితృపుత్ర సోదరులకు భ్రాంతి కలుగజేసి, అన్యోన్య వైరములచేత కలహింపబడుతారు.

కలహములు కలిగించి ఒకరిచేతిలో మరొకరు మరణించేలా చేస్తుంది.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# భీమిలి సెంటాన్స్ స్కూల్‌లో స్పోర్ట్సుడే




భీమునిపట్నం : భీమిలిలో గల సెంటాన్స్ ఎయిడేడ్ స్కూల్ లో స్పోర్ట్స్ డే గణం గా జరిగింది .ఈ కార్యక్రమానికి జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారిని జూన్ గాలియేట్ ,ఎం.ఇ.ఓ బాలమణి, సిస్టర్ దీప,సిస్టర్ కుసుమ ,సిస్టర్ అన్ మేరీ,సిస్టర్ జెర్సీ తదితరులు హాజరు అయ్యారు.ఈ కార్య క్రమంలో జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారిని జూన్ గాలియేట్ మాట్లాడుతూ ఈ రోజులలో విద్యార్ధులకు చదువుతో పాటు ఆడు కోవడాని అవకాసం ఇవ్వాలని అన్నారు. అలాగే యోగా వల్ల ఆరోగ్యంగా వుంటారని అన్నారు, విద్యార్థినిలు చేసిన స్వాగతం డాన్స్ , యోగ ఆసనాలు, డ్రిల్స్ ,ఆకర్షించాయి. జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారిని జూన్ గాలియేట్ ,ఎం.ఇ.ఓ బాలమణి విజేతలకు మేడేల్స్ సర్టిఫి కెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో విశ్రాంతి పి.ఇ.టి. సత్య నారాయణ,స్కూల్ పి.ఇ.టి నల్లా.శ్రీను ,మాజీ .కౌన్సిలర్ ఎం.లక్ష్మణరావు, వి.కోదండ తదితరులు పాల్గొన్నారు.

# లింకు వర్కర్ల సమస్య కేంద్రం దృష్టికి తీసుకెళ్లండి

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి పురంధేశ్వరికి వినతి



నర్సీపట్నం : లింకువర్కర్ల సమస్య కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని అంగన్‌వాడీ అసోసియేషన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మార్తి అప్పలరాజు కోరారు. గురువారం లింకువర్కర్లతో కలసి ఆయన మాజీ కేంద్ర మంత్రి, జాతీయ మహిళ మొర్చ ఇన్‌చార్జి పురందేశ్వరికి వినతిపత్రం సమర్పించారు. దీనికి ఆమె సానుకూలంగా స్పందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రం నిధులు నిలుపుదల చేయటం అవాస్తవమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనికి సంబంధించి ఎటువంటి సమాధానం చెబుతుందో చూస్తానన్నారు. సమస్య పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జల్లి నాగమల్లేశ్వరి, పుచ్చల దేవి, రమణమ్మ, సీహెచ్ లోవలక్ష్మి, కె.ఈశ్వరమ్మ, ఎల్.లక్ష్మి, పద్మావతి, చిట్టిపాప తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆశా వర్కర్లు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రంను ఆమెకు అందజేశారు.

# రాష్ట్రాభివృద్ధికి కేంద్రం కట్టుబడే ఉంటుంది

**- పోలవరం బాధ్యత కేంద్రానిదే**
**- విషప్రచారాలు నమ్మవద్దు**
**- మాజీ కేంద్ర మంత్రి పురందేశ్వరికి వినతి**

నర్సీపట్నం టౌన్ : పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కేంద్ర ప్రభుత్వం బాధ్యత అని కేంద్ర మాజీ మంత్రి, జాతీయ మహిళా మొర్చ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. గురువారం ఆమె నర్సీపట్నంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ విషయంలో కొందరు చేస్తున్న విష ప్రచారమైన వ్యాఖ్యలకు ఆమె ఘాటుగా స్పందించారు. తాను తన తల్లిదండ్రులైన ఎన్టీఆర్, బసవతారకంల పెంపకంలో పెరిగానని నన్ను అవమానిస్తే వారిని అవమానించినట్టేనని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. కేంద్రం రాష్ట్రానికి చేయూత నివ్వడంలో ఎప్పుడూ వెనుకంజ వేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానం చెప్పకపోవడం వలన నిధులు నిలిచిపోయి ఉండవచ్చునని అభిప్రాయం వ్యక్తం చేసారు. రైల్వేజోన్ విషయంలో కూడా ఒడిస్సా రాష్ట్రానికి సంబంధించిన భూభాగం విశాఖ జోన్‌లోని కొంత భాగానికి కలసి ఉన్నందున భవిష్యత్‌లో ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రం కసరత్తులు చేస్తుం దన్నారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సంబంధించి కేంద్రం ఇప్పటివరకు 1050 కోట్లు రాష్ట్రానికి ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలన్నింటిలోనూ సింహాభాగం కేంద్రానిదేనని గుర్తించాలన్నారు. స్వచ్ఛభారత్ పేరుతో నిర్మిస్తున్న మరుగుదొడ్లలో రూ.12వేలు కేంద్ర ప్రభుత్వమే భరిస్తుం దన్నారు. మహిళా రిజర్వేషన్‌లకు సంబంధించి పార్లమెంట్‌లో 33శాతం కేటాయించటానికి బీజేపీని ఎవరూ తప్పుబట్టలేరన్నారు.

1996లో అప్పటి బీజేపీ ప్రధానమంత్రి వాజ్‌పేయి పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టారని గుర్తించా లన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం త్వరలోనే మంజూరవుతుందని ధీమా వ్యక్తం చేసారు. రక్షణ విభాగంలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కృతనిశ్చయంతో ఉన్నామన్నారు. 5శాతం కాపులకు రిజర్వేషన్‌లకు సంబంధించి 9వ షెడ్యూల్‌లో పొందుపర్చేందుకు న్యాయపరమైన అభిప్రాయాలు తీసుకోవాల్సి ఉందన్నారు.

# ఈ నెల 9న జాతీయ లోక్ అదాలత్

## కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.గిరిధర్

విజయనగరం : రాష్ట్ర న్యాయసేవా సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయస్థానం, జిల్లాలోని ఇతర న్యాయస్థానాల్లో ఈ నెల 9న (శనివారం) జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్టు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.గిరిధర్ తెలిపారు. ఈ సందర్భంగా పలు రకాల కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ అదాలత్‌లో ప్రి లిటిగేషన్‌కు సంబంధించి నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ చట్టం పరిధిలోకి వచ్చే కేసులు, కార్మిక వివాదాలు, బ్యాంకు రికవరీ, విద్యుత్, నీటి బిల్లులకు సంబంధించిన కేసులు, వివాహాలకు సంబంధించి వివాదాలు, సివిల్ తగాదాలు, క్రిమినల్ కాంపౌండబుల్ కేసులను పరిష్కరిస్తారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కేసులను కూడా దీనిలో పరిష్కరిస్తారని పేర్కొన్నారు. రెవిన్యూ ఆదాయాలకు సంబంధించిన కేసులు, భూసేకరణ కేసులు, అద్దెలు, ఇతర వివాదాలకు సంబంధించిన కేసులను జిల్లా న్యాయసేవా సంస్థ, మండల న్యాయసేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఆయా కోర్టుల్లో కక్షిదారులుగా ఉన్నవారు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కారం పొందేందుకు రాష్ట్ర న్యాయసేవా సంస్థ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అవినీతి క్యాన్సర్‌తో సమానం

**- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**
**- ప్రజలకు సుపరిపాలన అందిస్తాం**
**- బరితెగించి అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు**
**- అవినీతికి పాల్పడితే ఉపేక్షించం**



విశాఖపట్నం: అవినీతికి పాల్పడితే ఉపేక్షించబోమని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హెచ్చరించారు. చినగదిలిల రూ.98 లక్షల ఎంపిపి నిధులతో నిర్మించిన అవినీతి నిరోధకశాఖ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంతో అవినీతిని నిరోధిస్తున్నామని చెప్పారు. పింఛన్లు, ఉపకార వేతనాలు, రేషన్ ఆన్‌లైన్ చేసి బయోమెట్రిక్ విధానం ద్వారా అవినీతిని నిరోధిచ గలిగామని స్పష్టం చేశారు. చాలావరకు అవినీతి తగ్గిందన్నారు. కొద్దిమంది మాత్రమే అవినీతికి పాల్పడుతున్నారిన అవినీతిపరుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అవినీతిపరుల పట్ల దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏసిబిని అభినందించి ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ప్రజలకు మెరుగైన సుపరిపాలన అందిస్తామన్నారు. అవినీతి సమాజంలో క్యాన్సర్ లాంటిదని అవినీతిపరులు తప్పించుకోలేరని చెప్పారు. అవినీతి వలన అభివృద్ధి కుంటుపడే అవకాశం వుందన్నారు. డిసిఐ ప్రైవేటీకరణపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని, డిసిఐ ఆంధ్ర ప్రదేశ్‌లోలాభాలబాటలో నడుస్తుందని చెప్పారు. మృతిచెందిన డిసిఐ ఉద్యోగి వెంకటేష్ కుటుంబానికి రూ.5లక్షల పరిహారం అందిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు, ఛైర్‌పర్సన్ లాలం భవాని, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్‌రాజు, బండారు సత్యన్నారాయణ, వెలగపూడి కృష్ణబాబు, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జె.సృజన, జివియంసి కమిషనర్ హరినారాయణన్, ఎసిబి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజేతలైన క్రీడాకారులకు సత్కారం



విశాఖపట్నం : గత నెల 11,12 తేదీల్లో హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో నిర్వహించిన జాతీయ పిసాపోలో పోటీలలో నగర క్రీడాకారులు జూనియర్స్ విభాగంలో పి.షణ్ముఖ్, సబ్ జూనియర్ విభాగంలో కె.రేష్మ వెండి పతకాలు సాధించారు. విజేతలైన క్రీడాకారులకు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవాని సన్మాన సభలో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో లాలం భాస్కరరావు, పి.నూకరాజు, సలహాదారు దానయ్య, పిసాపోలో అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ మహాసభలు

# జయప్రదం చేయండి

దేవరాపల్లి : ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ (యుటిఎఫ్ )15 వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు జయప్రదం చేయాలని సంఘము మండల అధ్యక్ష ,కార్యదర్శిలు అ ర్.ఎర్రయ్య దొర, జె .శ్రీనివాసరావు కోరారు. స్థానిక ఎంఇఒ కార్యలయంలో గురువారం మహాసభల గోడ పత్రికను విడుదల చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 9 ,10 ,11 తేదీల్లో శ్రీకాకుళం లో జరుగు మహాసభలకు ఉపాధ్యాయులు అంతా హజరు కావాలన్నారు .ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు కె .వి రమణమూర్తి ,ఎం .శేఖర్ ,ఎం .మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

## అనంతగిరి మండల పరిషత్ కార్యాలయంలో

# సర్వసభ్య సమావేశం




అనంతగిరి : మండలంలోని మండలపరిషత్ కార్యాలయంలో మండలపరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి గుజ్జెలపైడితల్లి అధ్యక్షత న మండలసర్వసభ్య సమావేశంజరిగినది ఈసమావేశంనకు ముఖ్య అథిధిగా వచ్చిన అరకులోయ శాసనసభ్యులు శ్రీకిడారిసర్వేశ్వర్రావు మాట్లాడుతూ ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా అరకు లోయ నియోజకవర్గంనకు నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని అందులో బాగంగా అనంతగిరి మండలంనకు. త్రాగునీరు రహధారులు యన్టీఆర్ గృహములు విద్యుత్ సౌకర్యం నకు. ప్రభుత్వం నిధులుమంజూరు చేస్తుందని ముఖ్యంగా మహిళాశోదరీమను లకు పశుపు కుంకుమ వితంతు పెన్షన్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు అనంతగిరి మండలంలోని ఇంకా కొన్ని గ్రామాలకు విధ్యుత్ సౌకర్యం కల్పించవలసి వుందని చాలా గ్రామాలకు సోలార్ ద్వారా మంచి నీరుఅందిస్తున్నా మని తెలిపారు ఈకార్యక్రమంలో అనంతగిరి మండలపరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి గుజ్జెలపైడితల్లి ఎంపీడీఓ రమేష్ రామన్ స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ బూరిజ లక్ష్మీ వైస్ ఎంపీ పి గుండన్న. గుమ్మ కోట భీంపోలు. రొంపల్లి అనంతగిరి యన్ ఆర్ పురం టోకురు బొర్రా లొంగుపర్తి పెదబిడ్డ కొర్ర కొండమ్మ. పల్లి సరస్వతి. శ్యామ్ సన్. ధీసరిగంగరాజు శోభ వీరభద్రరాజు జన్నిలక్ష్మీ సోమునాయుడు. దూరుతులసి. పంచాయతీ రాజ్ ఏఈ మాణిక్యం ఆర్ డబ్ల్యూ ఏఈ చిరంజీవి గృహనిర్మాణ ఏఈ రవిబాబు వివిధ పంచాయతీల కార్యధర్శులు మండల అధికారులు. పాల్గొన్నారు.

## బాబ్రీ మసీదు కూల్చివేతకు వ్యతిరేకంగా

# సిపిఎం ఆధ్వర్యంలో బ్లాక్ డే నిరసనలు




అనంతగిరి : బాబ్రీ మసీదు కూల్చివేతకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో బ్లాక్ డే సందర్భంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె మొసియ మాట్లాడుతూ బాబ్రీ మసీదు కూల్చి 25 సంవత్సరాల పూర్తి అయిందని అన్నారు నరేంద్ర మోడీ ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఊస కోత కోసి మరణ హోమం సృష్టించి 100 వందలాది మంది ప్రాణాలు తీశారు ఇప్పటికే అదే విధానాన్ని అమలు చేస్తున్నారు ఈ విధానాన్ని ప్రజలు తిప్పి కొట్టాలనరు ఈకార్యక్రమంలో గంగరాజు నాగులు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస కళ్యాణంపై

## విస్తృత ప్రచారం

రావికమతం : కొత్తకోట హైస్కూల్ ఆవరణలో ఈ నెల 10న నిర్వహించనున్న శ్రీనివాస కళ్యాణంపై కొత్తకోట నవ రత్న ఫ్రెండ్స్ సభ్యులు ఇంటింటా విస్తృత ప్రచారం చేస్తున్నారు. కన్నుల రమనీయంగా జరిగే ఈ కళ్యాణ వేడుకలను తిలకించాలంటూ సమరసత సేవా పౌండేషన్ ప్రచార రథంతో సాగుతూ కరపత్రాలను అందిస్తున్నారు. ఇంటింటా గోవిందుడు పేరుతో 100 మంది దంపతులతో ఈ కళ్యాణాన్ని నవరత్న ఫ్రెండ్స్ నిర్వహిస్తున్నారు.

# బ్యాంకులు ఆర్థిక సహాయం అందించాలి

పెద్దాపురం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలన్న లక్ష్యంతో పియంఏవై పథకానికి రూపకల్పన చేశారని జి.యం.నారాయణరెడ్డి అన్నారు. పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన పట్టణంలోని వివిధ బ్యాంకులకు చెందిన మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి లీడ్ బ్యాంకు మేనేజర్ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించి, సహకరించి ప్రభుత్వ ఆశయాన్ని నెర వేర్చాలని అన్నారు. ఈ సమావేశంలో వేణుగోపాల్, భాస్కరరావు, రత్నం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలి

పెద్దాపురం : గ్రామీణ ప్రాంతంలోని ప్రజలందరికి ఉపాధి పథకం ద్వారా, పనులు కల్పించేందుకు స్థానిక నాయకులు, క్షేత్ర సహాయకులు కృషి చేయాలని, ఎంపీడీవో వసంత మాధవి అన్నారు. స్థానిక మండల కార్యాలయంలో ఏపి జి.ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వసంత మాధవి మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి పొందుతున్న కూలీలందరికి మస్టరు వేసే విషయంలో సహాయకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కూలీ లందరికి క్రొత్త జాబ్‌కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ.,సి.రాజేష్, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## రేపటి నుండి

# శ్రీకృష్ణ జ్యూయలర్స్ వజ్రాభరణాల ప్రదర్శన

విశాఖపట్నం : హైదరాబాద్‌కు చెందిన అంతర్జాతీయ సంస్థ శ్రీకృష్ణ జ్యూయలర్స్ ఈనెల 9,10 తేదీల్లో హోటల్ గ్రీన్ పార్కులో వజ్రాభరణాల ప్రదర్శనను భారీ తగ్గింపు ధరలతో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ షోరూమ్ మేనేజర్ యర్రంశెట్టి మల్లిఖార్జునరావు తెలియజేశారు. రానున్న పండగలు, వివాహాది వేడుకల నేపథ్యంలో విశాఖ వాసులకు వజ్రాభరణాలను క్యారెట్ 49వేల 900 రూపాయలకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 11 నుండి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని, పరంపర యాంటిక్ కలక్షన్, ప్రదర్శన, అమ్మకం నిర్వహిస్తున్నామని చెప్పారు. గత ఐదు దశాబ్ధాల చరిత్ర గల శ్రీకృష్ణ సంస్థ నంది అవార్డు, రీటైల్ ఐకాన్ అవార్డులు పొందిందని, ప్రతీ ఐటం హాల్ మార్క్, సర్టిఫైడ్ జమ్స్‌తో అందిస్తుందని, స్మార్ట్ సిటీ విశాఖ వాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## దివ్యాంగులను పరామర్శించిన

# ఎన్‌టిపిసి అధికారులు



పరవాడ : కష్టపడిచదివితేఎంతటి విజయమైనసాధించవచ్చుఅని ఎన్ టిపిసి(నేషనల్ దర్మల్ పవర్ కార్పోరేషన్ ) అధికారులు అన్నారు. గురువారముదివ్యంగాలవారోత్సవాల్లోభాగంగావిజయనగరముజిల్లాగల ప్రభుత్వఅంధులపాఠశాలనుఎన్ టిపిసి అధికారులు బృంధం తొమ్మిది మందిసందర్శంచారు.వారికిభీరువా,స్టీల్ భాక్స్ లునునేషనల్ దర్మల్ పవర్ కార్పోరేషన్ పిఅర్ఒ చేతులు మీదగా పంపిణీ చేసారు. అనంతరము రాజు, రమణ, పావని మాట్లాడుతూ దివ్యంగులు అయిన మాత్రనా మనము ఎమిసాధించలేము అని నిరాశపడకుండా కష్టపడి చదివితే ఎద్దైనా సాధించగలమని మేము కూడా ఆ స్దాయి నుండివచ్చామని ప్రతిఒక్క విద్యార్ధి రానున్నరోజులుల్లో ఉన్నత స్తానానికి వెళ్ళాలని అన్నారు.

2018 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్
కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749, 2781865

## పాస్‌పోర్టు పోయినది

నేను, తేలు ప్రసాద్, S/o. Late తేలు రామారావు, డోర్.నెం.19-8-4, రజకవీధి, పూర్ణామార్కెట్, విశాఖపట్నం నందు నివాసం ఉంటున్నారు. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. K 9437147 నేను తేది 22-11-2017న నా నివాసం నుండి జగదాంబ జంక్షన్‌కు జెరాక్సుకు వెళుతుండగా మార్గమధ్యలో పాస్‌పోర్టు పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్‌నకు గాని క్రింది ఫోన్ నెంబరునకు గాని తెలియజేయగోరుచున్నాను.

అందజేసిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.
సెల్ ఫోన్ నెం:
9010149899

## ప్రకటన

నా క్లయింటు అయిన విజయనగరం జిల్లా, విజయనగరం పట్టణం, తోటపాలెం, బాలాజీనగర్ కాపురస్తులు అయిన కంది జానకిరావు గారి భార్య అయిన ఈశ్వరమ్మగారు మాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా

మా క్లయింటు యొక్క స్థిరాస్థి తాలూకు ఒరిజినల్ రిజిస్టర్డ్ క్రయ దస్తావేజు తేది 24-12-1999, నెం.3378/1999 తీసుకుని తనకు పరిచయస్తురాలైన (లేటు) మజ్జి రామారావుగారి భార్య అయిన మజ్జి రమణమ్మగారితో కలిసి జిరాక్సు కాపీలు కొరకు విజయనగరం ఆర్‌టిసి కాంప్లెక్స్‌కు వారి ఇంటి నుండి నడిచి వెళ్ళుచుండగా 30-05-2017వ తేదీన పోయినది. ఎంత వెదికిననూ కనపడలేదు. దరిమిలా సదరు విషయముపై మా క్లయింటు విజయనగరం 1వ పట్టణ పోలీసు స్టేషను వారికి తెలియజేయగా వారికి దొరకలేదని ది.05-07-2017న సర్టిఫికేట్ మంజూరు చేయడం జరిగింది. దరిమిలా కూడా మా క్లయింటు, వారి కుటుంబ సభ్యులు ఎంత వెదికిననూ పై నెంబరు గల దస్తావేజు దొరికియుండలేదు. కావున సదరు ఒరిజినల్ ఎవరికయినా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు అందజేయవలసినదిగా కోరుచున్నాము. తగిన బహుమతి ఇవ్వబడును.

వక్కలంక సత్యనారాయణమూర్తి,
పి.(వి).వాణిశ్రీ, ఎమ్.(టి) రాజశ్రీ
న్యాయవాదులు
డోర్ నెం.7-9-29, సాంబమూర్తి వీధి,
రామారావుపేట, కాకినాడ.
సెల్:9849012112

## అన్నవరం దేవస్థానం ఈవోగా భాధ్యతలు స్వీకరించిన జితేంద్ర

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం దేవస్థానం లో గత ఈవో కాకర్ల. నాగేశ్వరరావు పదోన్నతిపై వెళ్ళిన దగ్గర నుండి కొద్ది నెలలుగా ఇన్ చార్జి పాలన కొనసాగింది. అయితే ఇటీవల రెవెన్యూ డివిజన్ కు చెందిన డిప్యూటీ కలెక్టర్ యమ్.జితేంద్రకు అన్నవరం దేవస్థానం ఈవో గా నియమిస్తు 24-11-2017 న ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే ఆయన రెవెన్యూ డిపార్ట్‌మెంట్ నుండి రి లీవ్ కాకపోవడంతో ఆయన ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ కు రావడము లేదని పుకార్లు వెదజల్లినారు.ఎట్టకేలకు ఆయన రెవెన్యూ డిపార్ట్‌మెంట్ నుండి రి లీవ్ కావడంతో గురువారం సాయంత్రం అన్నవరం చేరుకున్న ఆయనకు దేవస్థానం ఇన్ చార్జి ఈవో ఈరంకి. జగన్నాధరావు స్వాగతం పలికారు.అనంతరం ఆయన శ్రీ స్వామివారి దర్శనం చేసుక్నొన తరువాత వేదపండితులు మహాదాశీర్వాదము అందిచారు.

అనంతరం ఆయన ఆలయ కార్యనిర్వహణాధికారిగా పూర్తి భాద్యతలు స్వీకరించారు.

## ఫిర్యాదే..అసలు దొంగ..!

### భారీగా బంగారం..వెండి వస్తువులు స్వాధీనం



కాకినాడ : కాకినాడ రూరల్ ప్రాంతం ఇంద్రపాలెంకు చెందిన అనసూరి సువర్ణరాజు తన ఇంటిలో దొంగతనం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు..పోలీసుల దర్యాప్తులో ఫిర్యాదు చేసిన సువర్ణరాజే అసలు దొంగగా గుర్తించి కటకటాల్లో తోసిన విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. ఈ మేరకు గురువారం త్రిటౌన్ పోలీసు స్టేషన్‌లో ఈ కేసుకు సంబంధించిన వివరాలు పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా కాకినాడ డిఎస్పీ వర్మలు మాట్లాడుతూ కాకినాడ రూరల్ ప్రాంతం గంగనాపల్లిలో అత్త ఇంట్లో కాపురం ఉంటున్న సువర్ణరాజు తన తల్లి ఇంటిని క్రిస్మస్ సందర్భంగా రిపేర్లు చేయించేక్రమంలో ఈ నెల 3వ తేది సాయంత్రం రిపేర్లు అనంతరం తాళం వేసుకొని వెళ్లాననీ, తిరిగి 4 మధ్యాహ్నం 3గంటలకు వచ్చి చూడగా ఇంటి వెనుక వైపు గుమ్మం తాళాలు పగలగొట్టబడి ఉన్నాయనీ, ఇంటిలో ఉన్న ఐరన్ సేఫ్ కోసివేసి బీరువాలో ఉన్న బంగారం, వెండి వస్తువులను, సీసీ కెమెరా హార్డ్‌డిస్క్‌లను దొంగతనం జరిగినట్లు ఇంద్రపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసాడన్నారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ విశాల్‌గున్ని ఆదేశాల మేరకు క్రైం డిఎస్పీ పల్లపురాజు, లా అండ్ ఆర్డర్ పోలీసులు టీములుగా ఏర్పడి సిఐ రాంబాబు పర్యవేక్షణలో దర్యాప్త చేయగా పోలీసులకు ఫిర్యాదు చేసిన సువర్ణరాజు తెలివిగా తన తల్లి సంపాదించిన బంగారం, వెండి వస్తువులను దొంగిలించి, చట్టం నుండి తప్పించుకోవాలని చూసాడని కానీ దొంగతనం చేసే సమయంలో తాను చేసిన తప్పులే తనను పట్టించిందని తెలిపారు. ఎంతటి దొంగైనా చట్టం నుండి తప్పించుకోవడం అసాధ్యమన్నారు. సువర్ణరాజుకు సహకరించిన అతని మిత్రులు సాధనాల దుర్గాప్రసాద్, కడుపూడి జోషి విలియమ్స్‌లను కూడా అరెస్టు చేసి బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.26 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

## అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

పెదపూడి : అనపర్తి మండలంలోని లక్ష్మి నరసాపురం అనపర్తి గ్రామాలలో రూ 90లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డి శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేపట్టారు లక్ష్మీ నరసాపురంలో రూ 33లక్షలతో సిసి రహదారులకు శంకుస్థాపన చేశారు అనంతరం రూ40లక్షలతో అనపర్తిలో రెండు సీసీ రహదారులకు శంకుస్థాపనలు చేశారు కేఏఆర్ ఉన్నత పాఠశాలలో రూ10లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని రూ7లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని గ్రామాలకు కావలిసిన కనీస సదుపాయాలను ఏర్పాటుచేస్తామని ఆయన పేర్కొన్నారు

## అసైన్డ్ భూముల నష్ట పరిహారము కొరకు రైతుల ఆందోళన



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో శివారులో ఉన్న ఆరెంపూడి గ్రామ రెవెన్యూ పరిధిలో గల సర్వే నెం -29 లో గల అసైన్డ్ భూములను పోలవరం ఎడమ కాలువ నిర్మాణం కొరకు భూ సేకరణకు నష్ట పరిహారము చెల్లిస్తామని చెప్పి ఇప్పటి వరకు ఎటువంటి నష్ట పరిహారము ఇవ్వనందువలన భాదిత రైతులు పోలవరం కాలువ పనులను అడ్డుకొన్నారు.ఈ పనుల వలన భూములను కోల్పోయిన రైతులకు, మొక్కలకు నష్ట పరిహారము ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారాని ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనులను నిలిపివేయాలని ఆందోళన చేపట్టారు.

ఈ ఆందోళనలో ఇండుగబిల్లి. నూకరాజు, కటకం. ఈశ్వరరావు,సోము.సురేష్, చలపతి, సత్తిబాబు, తాడి.సింహచలం, గుద్దడి. కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్‌సి 2018 విద్యార్ధులకు నమోనా పరిక్ష

అమలాపురం,:2018లో జరుగు బిఇడి,డిఇడి విద్యార్ధులకు పూలే అంబెధ్కర్ యూత్,పివిరావు మెమోరియల్ వెల్‌ఫైర్ అసోషియాషన్ ఆద్వర్యంలో ఈనెల 24తేదినా పట్టణంలో అంబెధ్కర్ కమ్యూనిటి హాలు నందు నిర్వహించనున్నట్లు విజయవాడ రైల్వే డిఎస్‌పి ఒక ప్రకటనలో తెలిపారు.

ఈపరిక్షలలో హాజరై ఉతీర్ణులైన విద్యార్ధులకు ఉచిత శిక్షణతోపాటు,స్టడీ మెటిరియల్ ఇవ్వనున్నట్లు జరుగుతుందని తెలిపారు.శిక్షణకు హాజరగు విద్యార్ధులు ముందుగా పోన్ నెంబర్‌లకు 9959853669, 9866472232, 9491435820 పోన్‌చేసి రిజస్టేషన్ చేయించుకోవాలని వివరించారు.

ఆయనవెంట వడ్డి వీరాస్వామి,దాసరి సత్తిబాబు, పోతుల సుభాష్ చంద్రబోస్, ఉండ్రు సత్యనారాయణ, తాడి శేఖర్ తదితరులు ఉన్నారు.

## కరుణించమ్మ కనకమహాలక్ష్మితల్లి



సింథియా: ప్రజలు సుఖసంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో జీవించేవిధంగా శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మితల్లి కరుణించాలనీ కోరుతూ ఆలయ కమిటీ ఆద్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 49వ వార్డు ప్రకాష్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మార్గశిర మాసం మూడవ గురువారం సంధర్భంగా అమ్మవారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షుడు మజ్జిసోమేష్, ప్రముఖ వ్యాపారి వేత్త శ్రీనివాస గుప్త దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు అత్యంత ఇష్టమైన అమ్మవారు కనకమహాలక్ష్మి అమ్మవారని, అయితే అమ్మవారిని పూజించాలంటే నగరంలోని కనకమహాలక్ష్మి ఆలయానికి వెళ్ళవలసి వచ్చేదని, దీనివలన భక్తులు వ్యాయ, ప్రయాసలకు లోనైయ్యేవారని అన్నారు.

అయితే ఈ ఏడాది అమ్మవారి ఆలయాన్ని ఇక్కడ నిర్మించడం వలన భక్తులంతా ఇక్కడికి వచ్చి పూజాకార్యక్రమాన్ని నిర్వహించి, అమ్మవారిని దర్శింరుకొని, అమ్మవారి కృపా కటాక్షములను పొందె అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉందని అన్నారు. మార్గశిర మాసంమంతా అమ్మవారికి పూజలను నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

రూ.5 లక్షల విలువైన గంజాయి పట్టుకున్న పోలీసులు...

ఫోటోనెం: సి.డి.యం 5 నిందితులతో పోలీసులు.

చోడవరం: మండలంలోని రాయపురాజుపేట సెంటరు వద్ద అక్రమంగా తరలించేందుకు సిద్దంగా ఉంచిన ఐదు లక్షల రూపాయిల విలువైన 108 కేజీల గంజాయి బస్తాలను బుధవారం రాత్రి చోడవరం సి.ఐ. ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. దీని వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖ ఏజన్సీ పెదబయిలు మండలం జంపంగి గ్రామం నుండి చోడవరం మీదుగా పట్టణాలకు తరలించేందుకు కొందరు యువకులతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు నిందితులతోబాటు గంజాయిను పట్టుకున్నట్లు తెలియజేసారు. నిందితుల్లో నడుపూరి జాన్, దిమిలి రామక్రిష్ణ, బవిరిశెట్టి సోమేశ్వరరావు, జంపరంగి దుర్గాప్రసాదు, అప్పికొండ సోమేశ్వరరావు తదితరులున్నారన్నారు.

## మిరియాం గ్రౌండ్‌లో ఈనెల 9 నుండి క్రిస్మస్ సంబరాలు




అమలాపురం : ఈనెల 9నుండి ప్రారంభకానున్న క్రిస్మస్ సంబరాలకు అన్నిఏర్పాట్లు పూర్తిచేసామని రెవ కార్ల & షారోన్ కొమ్మనాపల్లి అన్నారు. గురువారం మిరియాం గ్రౌండ్ కార్యలయంలో విలెకర్లు సమావేశంలో మాట్లాడారు.ముందుగా ఈవేడుకలకు సంభందించి గోడపత్రికను విడుదలచేసారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్9, 10శనివారం, ఆదివారాలు క్రిస్మస్ సంభరాలను మ్యూజిక్ ల్ డ్రామాతో ప్రారంబిస్తున్నట్లు తెలిపారు.ప్రతిరోజు సాయిత్రం 3గం నుండి రాత్రి9.30నిము షాలవరకు పలు కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు.

ఈకార్యక్రమాలకు సంఘ సభ్యులను ప్రేమపూర్వకంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈసంభరాలలో చిన్నపిల్లలు,యవ్వనస్తులను అహాలదపరిచే విధంగా బౌన్సింగ్ టౌవర్,ఫేస్ పేయింటింగ్, ఫైర్ వర్కస్,ప్రత్కక పాఠాలు, చక్కటి కోరియోగ్రాఫిలు మరియూ షార్ట ఫిల్మిం ప్రదర్శించనున్ననట్లు కోమ్మనాపల్లి తెలిపారు. ఈసంబరాలలో దేవునిద్వారా బలంగా వాడబడుచున్న దైవజనులు రెవ.డా..జాన్ వెస్లీ రాజమండ్రి, సంఘసభ్యులను ఉద్దేశించి అద్భుతమైన వాఖ్యఉపదేశం అందిచెదరన్నారు. బ్రదర్ ఎ.ఆర్ స్టివెన్ సన్ అద్బుతమైన సంగీత కార్యక్రమంకూడా నిర్వహించుతున్నామన్నారు. డిల్లి కళాకరాలుచే క్రిస్తు పుట్టుక సంఘీత నాటకము ప్రదర్శించనున్నారని తెలిపారు. ఈవేడుకలలో పాల్గొని దైవదీవెనలు పొందవలసిందిగా ప్రేమతో అందరిని కోరుతున్నామన్నారు.

అలాగే 12వతేదినా 1200మంది వితంతు వులకు చీరలు పంపిణీచేస్తున్నట్లు తెలిపారు. అలాగే పాఠాలు పాల్గొన్న విజేతలకు నూతన వస్త్రాలను బహుమతిగా ఇవ్వనున్నామన్నారు.24తేది కేడిల్ సర్వీసెస్ ప్రొగ్రాం ను 25న క్రిస్మస్ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించనున్నట్టు రెవ.కోమ్మ నాపల్లి అన్నారు. అలాగే ఈజ్రాయల్‌లోని మనలను తీసుకుపోయా క్రిస్తు జనన నాటిక,ఆనా నాటిక లను అంతర్జాతీయ స్ధాయిలో 80మంది నటి,నటులచే అనేక దేశాలలో ప్రదర్శింప బడుతున్న నాటిక అద్బుతమైన స్తుతి,ఆరాధన,ప్రత్యాక పాటాలను ప్రజలందరూ తప్పక చూడాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో తమ్మేశ్వర్రరావు, పి.భీమరాజు,ఎబినేజర్ ఎం నానిబాబు, శామ్యూలు, ఆఫీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### మరుగుదొడ్లు నిర్మించకుంటే విద్యుత్, రేషన్ బంద్

### ఎంపిడిఒ ఇమ్మానుయేలు

కొయ్యూరు : వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోని గ్రామాలకు విద్యుత్, రేషన్, పింఛన్లు నిలిపివేస్తామని ఎంపిడిఒ ఇమ్మానుయేల్ తెలిపారు. దీనిలో భాగంగా గదబపాలెం రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాను నిలిపివేశామని చెప్పారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలు గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు. కొన్ని చో ట్ల మందకోడిగా ఉందన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలాలు లేని వారంతా కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని తెలపామన్నారు. అయినా సమాచారం ఇవ్వకుడా ఇప్పుడు స్థలాలు లేవని చెబుతున్నారన్నారు.

## తాండవ డ్యామ్‌పై ఎల్‌ఈడి దీపాలు

నాతవరం : తాండవ రిజర్వాయర్ డ్యామ్‌పై 18 ఎల్‌ఈడి దీపాలు ఏర్పాటు చేస్తున్నామని తాండవ డీఈఈ రాజేంద్రకుమార్ తెలిపారు. పాడైన దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మాధవనగరం సమీపంలో ఎడమ కాలువ వద్ద మదుము ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారని, ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు. తాండవ కుడి, ఎడమ కాలువలకు నీటిని తగ్గించి విడుదల చేస్తున్నామన్నామన్నారు. డిసెంబరు 6 నుంచి 10 వరకు తుపాన్ హెచ్చరికలు చేస్తున్నారని, ఈ నేపథ్యంలో రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. వరి పంటను రెండు రోజుల పాటు కోయకుండా వదిలేయడం మంచిదన్నారు.

## గబ్బాడలో భూసార పరీక్ష

నర్సీపట్నం : సమగ్ర పోషక యాజమాన్యంలో భాగంగా గబ్బాడ గ్రామంలో భూసార పరీక్షలు చేయుటకు రైతుల దగ్గ మట్టి నమూనాల సేకరించి పరీక్షలు చేయడం జరిగిందని మండల వ్యవసాయాధికారి కె.ఝాన్సీలక్ష్మి అన్నారు. ఈ భూసార ఫలితాలలో జింక్ లోపం ఉన్న వాటికి ఎకరాకు 20 కేజిలు జింక్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ జింక్ వేసిన వాటిలో యామల సత్యనారాయణ పొలంలో పంటకోత ప్రయోగం చేశామన్నారు. ఇంతకు ముందు ఎకరంకు 30 బస్తాలు వచ్చాయని, ఈ సంవత్సరం జింక్ వేయుటవల్ల 33 బస్తాలు దిగుబడి అదనంగా వచ్చినట్లు రైతు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒలు పిబి.సుగుణ, కెవి.జయలక్ష్మి పాల్గొన్నారు.

### తడిచెత్త, పొడి చెత్త వేరు చేసేందుకు ట్రైల్‌రన్

నర్సీపట్నం : మున్సిపాలిటీలోని డంపింగ్ యార్డు నందు సాలిడ్‌వేస్ట్‌మేనేజ్‌మెంట్ అమలులో భాగంగా తడి చెత్త పొడి చెత్త వేరు చేసే ప్రక్రియను ట్రైల్‌రన్ చేపట్టారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు గురువారం డంపింగ్ యార్డును సందర్శించి తడి, పొడి చెత్తలను వేరు చేసే సాధనలను పరిశీలించి ట్రైల్‌రన్ చేశారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్తలను వేరు చేసే ట్రిట్‌మెంట్‌ను సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉన్నారు.

## కబడ్డీ, షటిల్ పోటీలలో విన్నర్స్‌గా నిలిచిన టీమ్‌లు



ఆలమూరు :- స్థానిక సమత స్వచ్ఛంద సేవా సంస్థ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన భగత్‌సింగ్, చెగువెరా మైదానంలో ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్, ఐపిటిఏల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యార్ధి యువజనోత్సవాలలో భాగంగా బుధ, గురువారములలో నిర్వహించబడిన కబడ్డీ, షటిల్ పోటీలలో సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో కబడ్డీ - 7 టీమ్‌లు, షటిల్ - 7 టీమ్‌లు పాల్గొన్నారు. ఇందులో షటిల్ సీనియర్స్‌లో ఆలమూరుకు చెందిన నవీన్, సాహిల్ టీమ్‌లు తలపడగా నవీన్ టీమ్ విన్నర్‌గాను, ఆలమూరుకు చెందిన మరొక టీమ్ పరిశుద్ధం, లంకే సతీష్ టీమ్‌లు తలపడగా పరిశుద్ధం టీమ్ విన్నర్‌గాను, ఆలమూరుకు చెందిన మరొక టీమ్ సందీప్, మణికిరణ్ టీమ్‌లు తలపడగా సందీప్ టీమ్ విన్నర్‌గాను, మడికి గ్రామానికి చెందిన రవికుమార్ టీమ్, రావులపాలెంకు చెందిన పడాల వీరవెంకటరెడ్డి టీమ్‌లు తలపడగా రవికుమార్ టీమ్ విన్నర్‌గాను నిలిచారు. అలాగే షటిల్ జూనియర్స్‌లో మండపేటకు చెందిన వీరబాబు టీమ్, ఏడిద గ్రామానికి చెందిన మధు టీమ్, కొత్తూరుకు చెందిన శ్యామ్‌ప్రసాద్ టీమ్‌లు విన్నయ్యాయి. కబడ్డీ సీనియర్స్‌లో నల్లూరు గ్రామానికి చెందిన నవీన్‌టీమ్, ఆలమూరుకు చెందిన మహేష్ టీమ్‌లు తలపడగా నవీన్ టీమ్ విన్నర్‌గా, వెంటూరుకు చెందిన శివటీమ్, చెముడులంక గ్రామానికి చెందిన నవీన్ టీమ్‌లు తలపడగా నవీన్ టీమ్ విన్నర్‌గా నిలచారు. అలాగే కబడ్డీ జూనియర్స్‌లో చెముడులంక హైస్కూల్, ఆలమూరు రాఘవేంద్ర హైస్కూల్ టీమ్‌లు తలపడగా చెముడులంక టీమ్ విన్నర్‌గాను, ఆలమూరు గవర్నమెంట్ హైస్కూల్ టీమ్, దేవీ కాలనీ టీమ్‌లు తలపడగా దేవీ కాలనీ టీమ్ విన్నర్‌గాను, ఆలమూరు ఈగల్స్ టీమ్, నవాబుపేట ఇస్మాయిల్ టీమ్‌లు తలపడగా ఆలమూరు ఈగల్స్ టైమ్ విన్నర్‌గాను, ఆలమూరు మురళీకృష్ణ టీమ్, జొన్నాడ నాని టీమ్‌లు తలపడగా మురళీకృష్ణ టీమ్ విన్నర్‌గాను, ఆలమూరు సిద్ధార్థ హైస్కూల్ టీమ్, ఆలమూరు బ్లాక్ క్యాట్స్ టీమ్‌లు తలపడగా బ్లాక్ క్యాట్స్ టీమ్ విన్నర్‌గాను నిలిచినట్లు కన్వీనర్ జి.ఆనంద్ తెలిపారు. ఈ పోటీలకు కెప్టెన్లుగా కె.రామకృష్ణ, వి.శ్యామ్, ఎన్.రాజారావు, కె.బి.ఆర్. సహస్రరావు, పలువురు హైస్కూల్ పిఈటిలు వ్యవహరించగా కార్యక్రమంలో జి.రవి, వై.రమణయ్య, మత్సా రాము, ఎస్.వరలక్ష్మి, కె.వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


# చిత్రభాను

# సప్తగిరి ఎల్‌ఎల్‌బి




## రివ్యూ





హాస్యనటుడిగా వెండితెరకు పరిచయమైన సప్తగిరి తనదైన కామెడీ ట్కెమింగ్‌తో ప్రేక్షకులను అలరించాడు. కమెడియన్‌లు కథానాయకులుగా మారడం తెలుగు తెరకు కొత్తమే కాదు. అలా 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్'తో తొలి ప్రయత్నంలోనే ఆకట్టుకున్నాడు సప్తగిరి. ఒక పక్క హాస్యనటుడిగా రాణిస్తూనే కథానాయకుడిగానూ ముందుకెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు. ఇందులో భాగంగానే బాలీవుడ్‌లో ఘన విజయాన్ని సాధించిన 'జాలీ ఎల్‌ఎల్‌బి'ని 'సప్తగిరి ఎల్‌ఎల్‌బి'గా రిమేక్ చేశాడు. చరణ్ లక్కాకుల దర్శకుడిగా పరిచయమైన ఈ చిత్రం సప్తగిరి కెరీర్‌కు ఎలాంటి బలాన్ని ఇచ్చింది? మాత ్రక స్థాయిలో ఆకట్టుకుందా?

కథేంటంటే: సప్తగిరి(సప్తగిరి) ఎల్‌ఎల్‌బి చేస్తాడు. వూరిలో పంచాయతీకి వచ్చిన చిన్న చిన్న గొడవలను తన తెలివితో పరిష్కరిస్తాడు. కానీ, కోర్టులో అడుగుపెడితే ఒక్క కేసూ గెలవలేడు. పట్నం వెళ్తే పెద్ద, పెద్ద కేసులు చూడవచ్చని.. అనుభవం సంపాదించవచ్చని అనుకుంటాడు.

అలా పట్నం చేరుకుని లాయర్‌గా తన ప్రాక్టీసు మొదలుపెడతాడు. ఇదే సమయంలో ఓ హిట్ అండ్ రన్ కేసు సప్తగిరిని ఆకర్షిస్తుంది. దాన్ని రాజ్‌పాల్(సాయికుమార్) వాదించి ఆ కేసును కోర్టులో కొట్టించేస్తాడు.

ఆ హిట్ అండ్ రన్ కేసును సప్తగిరి తిరగతోడతాడు. ఒక కీలకమైన సాక్షిని కూడా సంపాదిస్తాడు. అయితే ఇదంతా రాజ్‌పాల్ ఆడిన ఎత్తుగడ అని, ఈ సాక్షి వెనుక రాజ్‌పాల్ ఉన్నాడన్న సంగతి తెలుస్తుంది. దీంతో రూ.20లక్షలు లంచం తీసుకుని ఆ కేసు నుంచి తప్పుకొంటాడు సప్తగిరి. అప్పటివరకూ సప్తగిరిని దేవుడిలా కొలిచిన జనం చీదరించుకుంటారు. తన తప్పు తెలుసుకున్న సప్తగిరి చనిపోయిన వాళ్లకు న్యాయం చేస్తానని ప్రతిజ్ఞ చేస్తాడు. మరి ఆ తర్వాత ఏమైంది? సప్తగిరి కేసును ఎలా గెలిచాడు? అన్నదే కథ

ఎలా ఉందంటే: బాలీవుడ్‌లో విడుదలైన ఘన విజయాన్ని అందుకున్న 'జాలీ ఎల్‌ఎల్‌బి'కి ఇది రిమేక్. కథలోని కీ పాయింట్, అందులోని సన్నివేశాలకు మాత ్రకను ఫాలో అయిపోయారు. కామెడీ, యాక్షన్ సన్నివేశాలు, కమర్షియల్ ఎలిమెంట్స్ ఇవన్నీ సప్తగిరి కోసం జోడించారు.

అవి మెప్పిస్తాయి. డ్యానుల్లో సప్తగిరి ఈజ్ చూపించాడు. తొలిపాటలో షాకింగ్ స్టెప్స్ కూడా వేశాడు. సప్తగిరి నుంచి వినోదం కోరుకుంటారని భావించిన దర్శకుడు దానికి తగ్గట్టుగా సన్నివేశాలను స ృష్టించుకున్నాడు.

సాయికుమార్ ఎంట్రీతో కథలో వేగం వచ్చింది. కోర్టుకు సంబంధించిన సన్నివేశాలన్నీ 'జాలీ ఎల్‌ఎల్‌బి' తరహాలోనే సాగాయి. మాత ్రక చూసిన వారికి ఆ ఫీల్ తగ్గకుండా ప్రతీ ఒక్కరూ రాణించే ప్రయత్నం చేశారు. చివరి 40 నిమిషాల పాటు జరిగే కోర్టు సన్నివేశాలు ఈ సినిమాకు ప్రాణం. సాయికుమార్, సప్తగిరి, శివప్రసాద్ పోటాపోటీగా నటించి ఈ ఘట్టాన్ని రక్తికట్టించారు. రైతుల ఎలిమెంట్ మాత ్రకలో లేదు. దాన్ని జోడించడం వల్ల పరుచూరి బ్రదర్స్ కాస్త ఎమోషనల్ టచ్ ఇవ్వగలిగారు. కొన్ని సంభాషణలను యథాతథంగా వాడుకున్నారు.

ఎవరెలా చేశారంటే: 'సప్తగిరి ఎక్స్‌ప్రెస్'తో హీరోగా మారిన సప్తగిరి చేసిన ద్వితీయ ప్రయత్నం ఇది. డ్యాన్సుల్లో, డ్కెలాగ్‌లు చెప్పటంలో తన ప్రతిభను చూపించాడు. చివరి 40నిమిషాల్లో సాయికుమార్‌తో పోటీపడి నటించాడు. హుషారు, ఎమోషన్ రెండింటినీ పండించగలిగాడు.

బొమన్ ఇరానీ చేసిన పాత్రను టచ్ చేయడం చాలా కష్టం. కానీ సాయికుమార్ ఆ సాహసం చేశారు. బొమన్ ఇరానీ నటనకు ఏమాత్రం తగ్గకుండా నటించారు. సుదీరె విరామం తర్వాత పెద్ద పెద్ద డ్కెలాగ్‌లను చాలా అలవోకగా చెప్పేశారు.

'జాలీ ఎల్‌ఎల్‌బి' చూడని వారికి ఈ సినిమాలో సాయికుమార్ ప్రధాన హీరో అనిపిస్తుంది. శివ ప్రసాద్ నటనా ఆకట్టుకునేలా సాగింది. కథానాయికకు పెద్ద ప్రాధాన్యం లేదు. ఆమె చాలా సాధారణంగా కనిపించింది.సాంకేతికంగా: ఇలాంటి కథలను రిమేక్ చేయటం చాలా కష్టం. మార్పులు ఎక్కువ చేస్తే కథలో ఫీల్ తగ్గిపోతుంది. దర్శకుడు దాన్ని చాలా జాగ్రత్తగా డీల్ చేశాడు. కోర్టులో జరిగే సన్నివేశాలను సమర్థంగా తెరకెక్కించాడు. కథా గమనానికి పాటలు అడ్డుపడినట్లు అనిపిస్తుంది. సినిమా ఉన్నతంగా తీర్చిదిద్దారు. పరుచూరి బ్రదర్స్ సంభాషణలు ఆకట్టుకుంటాయి. నిర్మాణ విలువలు బాగున్నాయి.

---

అందమైన ప్రేమకథా చిత్రమిది. చిన్నవయసులోనే దూరమైన ప్రియురాలి కోసం ఓ ప్రేమికుడు సాగించే అన్వేషణ నేపథ్యంలో సాగుతుంది. ఈ సినిమా చూడగానే యాదోం కీ భారత్ గుర్తుకొచ్చింది అని అన్నారు నాగార్జున. ఆయన నిర్మిస్తున్న చిత్రం హలో. అఖిల్, కళ్యాణి జంటగా నటిస్తున్నారు. విక్రమ్.కె. కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 22న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానున్నది. బుధవారం హైదరాబాద్‌లో నాగార్జున పాత్రికేయులతో ముచ్చటిస్తూ విక్రమ్ సినిమాల్లో ఉండే మ్యాజిక్ ఈ చిత్రంలో కనిపిస్తుంది. ఆ మ్యాజిక్ మనుషుల్ని ఎలా విడదీస్తుంది, ఎలా కలుపుతుందన్నదే ఈ చిత్ర కథ. రొమాన్స్, యాక్షన్ అంశాల కలబోతగా ఉంటుంది. ఆద్యంతం థ్రిల్లింగ్‌గా సాగుతుంది. ఈ నెల 10న వైజాగ్‌లో ఆడియో వేడుకను జరుపనున్నాం. ఈ సినిమాకు నేను వాయిస్‌ఓవర్‌ను మాత్రమే అందించాను. ఇందులో నటించలేదు. నేను నిర్మించిన లేదా నటించిన సినిమా విడుదలవుతుందంటే నాకు పరీక్షలాగే ఉంటుంది. రాత్రుళ్లు నిద్ర పట్టదు. భవిష్యత్తులో మంచి కథలు వస్తే నేను, చైతన్య, అఖిల్ కలిసి నటించడానికి సిద్ధమే. కొన్నాళ్లు నిర్మాణ బాధ్యతల్ని పక్కనపెట్టి నటనపై మాత్రమే ద ృష్టిసారించాలనుకుంటున్నాను అని చెప్పారు.



# ప్రతి సినిమా పరీక్షే

# సైరా మొదలైంది



ఖైదీనంబర్ 150 తర్వాత మళ్లీ సెట్స్‌లో అడుగుపెట్టారు చిరంజీవి.సైరా నరసింహారెడ్డి చిత్రాన్ని మొదలుపెట్టారు. తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితకథతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సురేందర్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. కొణిదెల ప్రొడక్షన్స్ పతాకంపై రామ్‌చరణ్ నిర్మిస్తున్నారు. బుధవారం ఈ సినిమా చిత్రీకరణ మొదలైంది. హైదరాబాద్‌లో వేసిన ప్రత్యేక సెట్‌లో ఫైట్‌మాస్టర్ లీ విట్టేకర్ సారథ్యంలో చిరంజీవిపై కీలక పోరాట ఘట్టాలను తెరకెక్కిస్తున్నారు. ఈ నెల 22న వరకు ఈ షెడ్యూల్ సాగుతుందని చిత్ర బ ృందం పేర్కొన్నారు. చారిత్రక కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్, విజయ్ సేతుపతి, సుదీప్ కీలక పాత్రలను పోషిస్తున్నారు. నయనతార కథానాయికగా నటిస్తున్నది. సినిమాకు మంచి టీమ్ కుదిరిందని, అందరి కెరీర్‌లో ఈ చిత్రం మైలురాయిగా నిలుస్తుందనే నమ్మకముందని రామ్‌చరణ్ ట్విట్టర్ ద్వారా తెలిపారు.

# తొలిప్రేమ జ్ఞాపకాల్లో..



పవన్‌కల్యాణ్‌కు స్టార్‌ఇమేజ్‌ను తీసుకొచ్చిన చిత్రం తొలిప్రేమ భావోద్వేగప్రేమకథగా తెరకెక్కిన ఈ చిత్రం ఆయన కెరీర్‌లో పెద్ద విజయాల్లో ఒకటిగా నిలిచింది. తాజాగా బాబాయ్ పవన్‌కల్యాణ్ సినిమా టైటిల్‌తో వరుణ్‌తేజ్ ప్రేక్షకుల ముందుకురానున్నారు. వరుణ్‌తేజ్ కథానాయకుడిగా శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పీ పతాకంపై ఓ చిత్రం తెరకెక్కుతున్నది. వెంకీ అట్లూరి దర్శకుడు. బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి తొలి ప్రేమ అనే పేరును ఖరారు చేశారు. రాశీఖన్నా కథానాయిక. సోమవారం టైటిల్ పోస్టర్‌ను చిత్రబ ృందం విడుదలచేసింది. నిర్మాత బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ చిత్ర విశేషాల్ని తెలియజేస్తూ క్యూట్ ఎమోషనల్ లవ్‌స్టోరీ ఇది. తొలి ప్రేమ అనుభూతులకు అందమైన ద ృశ్యరూపంగా ఉంటుంది. ఓ జంట ప్రేమప్రయాణాన్ని దర్శకుడు వెంకీ తెరపై హ ృద్యంగా ఆవిష్కరిస్తున్నారు. కథానుగుణంగా టైటిల్ అదుతేంగా కుదిరింది. వరుణ్‌తేజ్ పాత్ర సరికొత్త పంథాలో ఉంటుంది. చిత్రీకరణ తుది దశకు చేరుకున్నది. ఈ నెలలో షూటింగ్ పూర్తిచేస్తాం. జనవరిలో నిర్మాణానంతర కార్యక్రమాల్ని పూర్తిచేసి ఫిబ్రవరి 9న సినిమాను విడుదల చేయనున్నాం అని తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: తమన్, కెమెరా:జార్జ్.సి. విలియమ్స్.

# సినిమాలో ముద్దు పెట్టానని...

నటి అదా శర్మ పట్ల ఓ అభిమాని అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ విషయాన్ని అదా ట్విటర్ ద్వారా వెల్లడిస్తూ అతనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఇటీవల ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో అదాను చూసిన ఓ అభిమాని ఆమె వద్దకు వెళ్లి 'నువ్వు నా కూతురులాంటి దానివి. ఓ ముద్దు ఇవ్వవా' అని అసభ్యకరంగా ప్రవర్తించాడు. అతని ప్రవర్తనకు షాకైన అదా ఆ సమయంలో ఏం చేయాలో తెలియక నవ్వి వెళ్లిపోయారు. అయినా అతను వూరుకోకుండా 'సినిమాల్లో ముద్దుపెడతావు. కానీ, నాకు పెట్టవా' అంటూ ఎయిర్‌పోర్ట్‌లో గట్టిగా కేకలు వేశాడు. అతను అలా అరుస్తున్నప్పుడు కొందరు ప్రయాణికులు వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. దాంతో కొందరు నెటిజన్లు అదాకు మద్దతుగా కామెంట్లు పెడుతుంటే మరికొందరు మాత్రం 'అభిమానికి ముద్దివ్వడానికి ఏంటి?' అంటూ విమర్శించారు. దీనికి అదా ట్విటర్ ద్వారా స్పందించారు. "గత మూడేళ్లలో నేను ట్విటర్‌లో ఎప్పుడూ ఇలా ఆగ్రహం వ్యక్తం చేసింది లేదు. కానీ, అభిమానికి ముద్దివ్వనందుకు నాపై వస్తున్న ఆరోపణలు ఈ విధంగా స్పందించేలా చేశాయి. ఈ విషయాన్ని నేను అందరు ఆడపిల్లల తరపు నుంచి మాట్లాడుతున్నాను. ముద్దిస్తే పోయేదేముంది అంటూ కామెంట్లు పెడుతున్నారు. నా జీవితంలో ఏది చిన్న విషయం? ఏది పెద్ద విషయం? అని నిర?యించడానికి మీరెవరు? ఈ విషయం పక్కనబెట్టండి. అసలు నేను ఎవరిని ముద్దు పెట్టుకోవాలన్నది నా ఇష్టం. పరిచయం లేని వ్యక్తి నన్ను కలిసి ముద్దు ఇవ్వు అంటే అతను నా చేతిలో కచ్చితంగా చావుదెబ్బలు తింటాడు. 'హార్ట్‌ఎటాక్' చిత్రంలో 'హయాతి' (అదా శర్మ పాత్ర పేరు) ముద్దు ఇచ్చింది.




# టియు 142 సేవలు అమోఘం





**మొదటి పేజీ తరువాయి :**

సందర్శించి ఎయిర్ కంపార్ట్‌మెంట్‌లోగల నాలుగు ప్రధాన జోన్‌లు అయి కాక్‌పిట్, రేడార్, కార్గో / బాంబ్‌ల కంపార్ట్‌మెంట్, గన్నర్ కంపార్ట్‌మెంట్‌లను ఆసక్తితో తిలకించారు.

ఎయిర్‌క్రాఫ్ట్‌ను తిలకించిన అనంతరం ఉడా వీసీ బసంత కుమార్ టియు 142 సావనీర్ సామగ్రిని, పెదననుంచి రప్పించిన కలంకారి కండువను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్రపతికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ దంపతులు, కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు, రాష్ట్ర మంత్రి సిహెచ్ అయ్యన్నపాత్రుడు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవాని, పార్లమెంటు సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, కంభంపాటి హరిబాబు, కొత్తపల్లి గీత, శాసన మండలి సభ్యులు పివిఎన్ మాధవ్, శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, విష్ణుకుమార్ రాజు, పల్లా శ్రీనివాస్, పీలా గోవింద సత్యనారాయణ, వంగలపూడి అనిత, గిడ్డి ఈశ్వరి, భారత నావికాదళాధిపతి ఎడ్మిరల్ సునీల్ లాంబా, వైస్ అడ్మిరల్ కరమ్‌వీర్‌సింగ్, పోర్ట్ ట్రస్ట్ చైర్మన్ టి. కృష్ణబాబు, టూరిజం ప్రిన్సిపాల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, నగర పోలీసు కమిషనర్ టి. యోగానంద్, జివిఎంసి కమిషనర్ హరినారాయణన్, పలువురు ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.







## దేశానికి మేధావులను అందించిన ఘనత ఏయూదే

### శాస్త్రసాంకేతిక రంగాల ఫలాలు దేశాభివృద్ధికే ఉపయోగపడాలి


### సాంకేతిక రంగంలో మహిళలను ప్రోత్సహించాలి

### ఇ-క్లాస్ రూమ్ భవన సముదాయానికి శంకుస్థాపన

### రాష్ట్రపతి కోవింద్



విశాఖపట్నం: ఏయూలో ఈ-క్లాస్ రూమ్ భవన సముదాయం ఇంక్యుబేటర్ కేంద్ర నిర్మాణానికి రాష్ట్రపతి కోవింద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి అశోకగజపతిరాజు, మంత్రి చినరాజప్ప, ఎంపీ హరిబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ... ఏయూ కార్యక్రమాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఏయూ సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ పరిశోధనలకు కేంద్రం కానుందని ఆయన తెలిపారు. రక్షణ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల తయారీకి సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ దోహదపడుతుందని రాష్ట్రపతి కోవింద్ పేర్కొన్నారు.





**ప్రపంచంలోని 50 ఉత్తమ వర్సిటీల్లో ఏయూకు స్థానం: బాబు**

ప్రపంచంలోని 50 ఉత్తమ వర్సిటీల్లో ఆంధ్రా యూనివర్శిటీకు స్థానం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఏయూలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్టాడుతూ ఆంధ్రా యూనివర్శిటీలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు విదేశాల నుంచి విద్యార్థులు వస్తున్నారని అన్నారు.



## మరో ఆలోచనే లేదు.. ధోనీనే మా కెప్టెన్

న్యూఢిల్లీ : ఐపీఎల్ 2018 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) జట్టుకి కెప్టెన్‌గా మహేంద్రసింగ్ ధోనీనే ఉంటాడని సీఎస్‌కే డైరెక్టర్ జార్జ్ జాన్ గురువారం స్పష్టం చేశారు. గరిష్ఠంగా ఐదుగురి ఆటగాళ్లని అట్టిపెట్టుకునే వెసులుబాటుని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ అన్ని ఫ్రాంఛైజీలకి కల్పించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సీఎస్‌కే మొదటి ఛాయిస్ మహేంద్రసింగ్ ధోనీయే డైరెక్టర్ వెల్లడించారు. మహేంద్రసింగ్ ధోనీనే వచ్చే ఏడాది ఐపీఎల్‌లో సీఎస్‌కే జట్టుని నాయకుడిగా నడిపించనున్నాడు.

అతనే మా కెప్టెన్ అని తమిళనాడు ప్రీమియర్ లీగ్ సమయంలోనే మేము చెప్పాం. ఎందుకంటే అతనే మాకు తిరుగులేని ఛాయిస్. మా ఫ్రాంఛైజీకి వేరే ఆలోచనే లేదు అని జాన్ స్పష్టం చేశారు.

రెండేళ్ల పాటు నిషేధానికి గురైన చెన్నై సూపర్ కింగ్, రాజస్థాన్ రాయల్స్ జట్లు వచ్చే ఏడాది ఐపీఎల్‌లోకి పునప్రవేశం చేయనున్నాయి.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# గ్రేటర్ విశాఖ నగర సమితి మహాసభలు-2017ను జయప్రదం చేయండి



గాజువాక: డిసెంబర్ 9,10వ తేదీలలో నగరంలోని శివాజీ పార్కు ఏదురుగా ఉన్న సవేరా పంక్షన్‌లో నిర్వహించు సి.పి.ఐ

### -సిపిఐ నగర సమితి

గ్రేటర్ విశాఖ నగర సమితి 24వ మహా సభలు-2017ను జయప్రదం చేయాలని సి.పి.ఐ గాజువాక ప్రతినిధులు ప్రచారం చేపట్టారు. ఈ మేరకు గురువారం ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సభకు సుమారు 300మంది ప్రతినిధులు పాల్గొం టారని తెలిపారు. విశాఖ నగరంలోని ప్రజలు ఏదుర్కొంటున్న పలు సమస్యలపై సి.పి.ఐ గ్రేటర్ విశాఖ నగర సమితి రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. విశాఖరైల్వే జోన్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నగర సమితి సభ్యులు పి.దుర్గారావు, అప్పారి విష్ణుమూర్తి, కె.పోలారావు, కె.ప్రకాశరావు, దేముడు, రాము, తదితరులు పాలొన్నారు.

# ఆర్టీసి పార్శిల్ సేవలు మరింత విస్తృతం

యలమంచిలి రూరల్ : ఈ ఏడాది 50కోట్ల ఆదాయం లక్ష్యంగా ఆర్టీసి పార్శిల్ విభాగం సేవలను రాష్ట్రంలో విస్తృతం చేస్తామని విజయనగరం జోన్ డిప్యూటీ ఛీప్ ట్రాఫిక్ మేనేజర్ బి.అప్పలనాయుడు అన్నారు. యలమంచిలిలోని ఆర్టీసి పార్శిల్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. పరిసరాల్లోని వ్యాపారులతో మాట్లాడి ఆర్టీసి పార్శిల్ సేవలను వివరించాలని స్థానిక కంట్రోలర్‌కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ సంవత్సరం 50కోట్ల ఆదాయం ఆర్టీసికి సమకూరే విధంగా పార్శిల్ విభాగం సేవలను మరింతగా విస్తృతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆశించిన లక్ష్యాన్ని సాధించే దిశలో సంస్థ ఉందని, వచ్చే ఏడాదికి మరింత పురోగతి సాధించేలా మరెన్ని సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు.


ignou THE PEOPLE'S UNIVERSITY | INDIRA GANDHI NATIONAL OPEN UNIVERSITY | ఇగ్నో
Visakhapatnam Regional Centre

**ADMISSION NOTIFICATION FOR JANUARY 2018 CYCLE**

ONLINE ADMISSION

**P.G. Programmes** **M.A:** ● English ● Hindi ● History ● Economics ● Philosophy ● Public Administration ● Extension & Development Studies ● Political Science ● Sociology ● Distance Education ● Rural Development ● Tourism Management ● Gandhi & Peace Studies ● Gender & Development Studies. ● **M.Com** ● **MSW & many more...**

**Degree Programmes** ✦ B.A. ✦ B.Com ✦ B.Sc ✦ BLIS ✦ BSW ✦ BTS

**P.G. Diploma / Diploma / P.G. Certificate / Certificate Programmes** ● Urban Planning & Development ● Applied Statistics ● Aquaculture ● Critical Care Nursing ● Journalism & Mass Communication ● Agriculture Policy ● Disaster Management ● Human Rights ● Tourism Studies ● International Business Operations ● Teaching of English ● Rural Development ● Nutrition & Health Education ● Women Empowerment & Development ● Business Skills ● Guidence ● Nutrition & Child Care ● Environmental Studies ● Functional English ● Food & Nutrition ● HIV & Family Education ● Educational Management & Administration ● APDF ● BPP & Many more

**Admission Form to be filled online at https://onlineadmission.ignou.ac.in/admission/**

OFFLINE ADMISSION

**Direct entry to Management Specialisation PG Diplomas in** ● Human Resource Management ● Finance Management ● Operations Management ● Marketing Management ● Financial Markets Practice. Download free prospectus from IGNOU website and submit filled in application at Regional Centre, Visakhapatnam. **Any Graduate eligible without Entrance Test.**

**Other Programmes** M.A. Education, MBA (Banking & Finance), Specialised B.Com and M.Com also offered in collaboration with the ICAI, ICSI for Company Secretary, Chartered Accountant & Cost Accountant candidates. Prospectus available at Regional Centre & Study Centres.

For more details contact: **IGNOU Regional Centre**, 2nd Floor, VUDA Complex, Ushodaya Junction, MVP Colony, Visakhapatnam-17, **Ph:0891-2511200/300/400, Cell: 84 990 844 28,** visit website: **www.ignou.ac.in** or **www.rcvishakhapatnam.ignou.ac.in**

**Study Centres:** **Dr. L. Bullayya College**, Visakhapatnam, Ph: 0891-2746293; **MVR College**, Gajuwaka, Ph: 9866661136; **Ideal College**, Kakinada, Ph: 0884 -2358515; **Government Arts College**, Rajahmundry, Ph: 0883-2433002; **SKBR College**, Amalapuram, Ph: 9441208805; **Government Degree College**, Tuni, Ph: 94900 58322; **SGCSR College**, Rajam, Ph: 9491816025; **MRPG College**, Vizianagaram, Ph: 7730084080; **AMAL College**, Anakapalli Ph: 9985481837. **Regional Director**

**Last Date for submission of form is 31.12.2017 | www.ignou.ac.in**


## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి

# ప్రతి జిల్లాలోని సదస్సుల ఏర్పాటు

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రతి నెల ప్రతి జిల్లాలోని సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని విద్యుత్ వినియోగ సమస్యల పరిష్కార వేదిక(సిజిఆర్ఎఫ్) ఛైర్ పర్సన్, విశ్రాంతి జడ్జి దుంపల ధర్మారావు పేర్కొన్నారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు సంబంధించిన వివరాలను ఈ సదస్సులలో నేరుగా పాల్గొని ఛైర్ పర్సన్ సిజిఆర్ఎఫ్ కమిటీకి తెలియజేయవచ్చునని, అలాగే విశాఖపట్నం సీతమ్మధారలో సిజిఆర్ఎఫ్ కార్యాలయానికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. వినియోగదారుల సమస్యల వివరాలను పరిశీలించి, విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. ఈ సదస్సులో ఛైర్‌పర్సన్ దుంపల ధర్మారావుతో పాటు సిజిఆర్ఎఫ్ కమిటీ సభ్యులు కె.బాలజీ, టెక్నికల్ సభ్యులు పి.వి.రమణారావు, స్వతంత్ర్య సభ్యులు బాలాజీ ప్రసాద్ పాండే పాల్గొంటారు.

# భవిత సెంటర్‌లో ప్రపంచ వికలాంగుల దినోత్సవం




భీమునిపట్నం : భీమిలిలో గల భవిత సెంటర్ లో ప్రపంచ వికలాంగుల దినోత్సవం వేడుకలు జరిగాయి ఈకార్యక్రమము కు ముఖ్య అతిదులు గా భీమిలి ఎం.పి.పి.యరబాల క్రిష్ణవేణి ,ఎం.డి.ఓ కె.హరిప్రసాదరావు , ఎం.ఇ.ఓ.బాలమణి హాజరు అయ్యారు.ఎం.పి.పి క్రిష్ణవేణి మాటలాడుతూ ఈ ప్రత్యక అవసరం కలిగిన పిల్లలను ట్రైనింగ్ చాల అవసరం మని తల్లిదండ్రులు గుర్తించి పాటసాలకు పంపించాలని వీరిపై ప్రత్యక శ్రద్ధ అవసరమని అన్నారు. ఎం.డి.ఓ కె.హరిప్రసాదరావు మాట్లాడుతూ ఈ పిల్లలో తెలివితేటలు ఉంటాయని వాటిని తల్లిదండ్రులు గుర్తించి ఆ రకంగా పిల్లలను తయారు చేయ వలసిన భాద్యత తల్లిదండ్రులు మీద వున్నదని సూచించారు.ఈ పిల్లలను చిన్నచూపు చూడకోడదని ఈ పిల్లలను నార్మల్ పిల్లలతో సమానం అని వారిని ప్రత్యక పాటసాలకు పంపించాలని సూచించారు. ఎం.ఇ.ఓ.బాలమణి మాట్లాడుతూ సర్వశిక్షా బయాన్ ద్వారా cwsn పిల్లలకు వచ్చే రాయతీ లను వివరించారు .అనతరం మండలం లో CWS పిల్లలు ఉన్న బెస్ట్ స్కూల్స్ గా గుర్తించి రాయప్పాలెం హైస్కూల్,చిప్పాడ హై స్కూల్ ,జి.ఎం.ఉ.పి బీమిలి స్కూల్ కు మేమెంటోసే అందజేశారు. ఈ IERTW లు కెజియకుమారి ,ఎస్.ఎస్.ఎస్. కుమారి సి.ఆర్.పి.లు ఫ.ఫ.ం.అ పిల్లలు, టీచర్స్,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురం పిహెచ్‌సి వైద్యాధికారిణిగా

# యోగిత బాల




అచ్యుతాపురం: అచ్యుతాపురం ప్రాదమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారిణిగా పి.వి.వి.యోగిత బాల గురువారం భాద్యతలు స్వీకరించారు. ఈమె తాళ్ళపాలెం ప్రాదమిక ఆరోగ్య కేంద్రం నుండి ప్రభుత్వ ఆదేశాల మేరకు బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిదులు, పిహెచ్‌సి సిబ్బంది సహకారంతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు

# మనమందరం కృషి చేయాలి



గాజువాక : భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన, దళితవర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు మనమందరం కృషి చేయవలసిన అవసరం ఎంతైన ఉందని 63వ వార్డు తెదేపా అధ్యక్షులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత నెల్లి సాధురావు, బహుజన సమాజ్‌పార్టీ నాయకులు ప్రసాద్ గాంధీలు పేర్కొన్నారు. గాజువాక కణితి రహదారి వద్ద డా.బి.ఆర్.అంబేద్కర్ 61వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. భారత దేశం ఎన్నటికీ మరవదని అన్నారు. ఆయన అడుగుజాడలలో యువత నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరోజిని, కె.డి.యం శేఖర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు

# కృషి చేయాలి



భీమునిపట్నం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 61 వ వర్ధంతి వేడుకలు భీమిలి తెలుగుదేశం పార్టీ ఆద్వర్యం లో భాగం గోపాలరావు అద్యక్షతన గణంగా జరిగాయి. ముందుగా భీమిలి డైట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తహసీల్దార్ గంగాధరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అంబేద్కర్ కోలని లలో అంబేద్కర్ విగ్రహానికి భీమిలి జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు ,ఉత్తరాంధ్ర దళిత నాయుకుడు బాగం.గోపాలరావు ,భీమిలి టౌన్ టి.డి.పి.అద్యక్షులు గంటా.నూకరాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ ఎడ్యుకేషన్ ద్వారా దళితులు చైతన్య వంతులు కావాలని,భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేయడంలో ఆయన చేసిన కృషి ని గుర్తు చేసుకున్నారు .ఈ కార్యక్రమం లో ప్రధానకార్యదర్శి గాడు సన్యాసినాయుడు ,పెంటపల్లి. యోగి ,కాసరపు.నాగరాజు జి.పోలిరాజు,అప్పికొండ.అప్పలనాయుడు, డక్కన్.శ్రీను, కనకల. అప్పలనాయుడు, ఆదర్శ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్.కె.కృష్ణారావు, మారోజు. సంజీవ్,కె.అప్పన్న ,కోండ్రు .శేఖర్ దాసరి.వెంకటెష్. తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై పర్యవేక్షణ్

భీమునిపట్నం : జి.వి.ఎం.సి.జోనల్ ఏరియా లో గల జీరుపేట, డేక్కతి పాలెం,రాజలింగం పేట, తదితర ప్రాంతాలలో భీముని పట్నం జోనల్ కమిషనర్ బి.సన్యాసినాయుడు పారిశుధ్యం పై పర్యవేక్షించారు సదరు ప్రాంతంలో రోడ్ ,మీద కాలువ లో వున్న చెత్త లను తొలగించవలసిందిగా సానిటేషన్ సిబ్బందిని అదేశిం చారు. జీరు పేటలో గల కాలువ పూర్తిగా పాడై పోవడం వలన సదరు కాలువ రేపర్ చేయవలసిందిగా సబంధిత ఏ ఇ ని ఆదేసించారు.అనతరం అపార్ట్మెంట్స్ లో ఉంటున్న నివాసితులకు మీ ఇళ్ళలో ఉన్న చెత్త లను తడి పొడి గా వేరు చెసి మునిసిపల్ వాహనానికి ఇవ్వాలని చెప్పారు.అలాగే మలేరియా ,డెంగ్యూ రాకుండా పరిసరాలను శుబ్రం ఉంచుకోవాలని సూచించారు.

# డీసీఐ సదస్సును జయప్రదం చేయండి




విశాఖపట్నం : డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(డిసిఐ)లోని మొత్తం వాటాలను ప్రయివేటు వ్యక్తులకు అమ్మాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, డిసిఐ ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా నేడు శుక్రవారం ఉదయం 10గంటలకు అఖిలపక్ష కార్మికసంఘాల ఆధ్వర్యంలో పౌర గ్రంధాలయం (బివికె కాలేజి ఎదురుగా) సదస్సు జరుగుతుంది. ఈ సదస్సుకు సిఐ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఏ.గఫూర్, ఎఐటియుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఓబులేసు మరియు అఖిలపక్ష కార్మికసంఘాల నాయ కులు పాల్గొంటున్నారు. కావున విశాఖ కార్మికవర్గం, డిసిఐ ఉద్యో గులు పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరుతున్నాము.

# ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేయాలి

## ఐసిటిసి కౌన్సిలర్ రాజశేఖర్




ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించిన ఐసిటిసి ఎస్.రాజశేఖర్

సబ్బవరం: ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐసిటియు కౌన్సిలర్ ఎస్.రాజశేఖర్ పిలుపునిచ్చారు. మండలంలోని సబ్బవరం బాలయోగి గురుకులం పాఠశాల, కళాశాలలో గురువారం విద్యార్థులకు హెచ్ఐవి మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో ఐసిటిసి ఎస్.రాజశేఖర్ పాల్గొని విద్యార్థులకు ఎయిడ్స్ నిర్మూలనకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఆరోగ్యం-నాహక్కు అనే నినాదంతో విద్యార్థులు భాగస్వాములు కావాలని అన్నారు. 92శాతం ఎయిడ్స్ సురక్షితం కాని లైంగిక సంబంధాల వల్ల సంక్రమిస్తుందని ఈ విషయంలో అందరూ అప్రమత్తంగా వుండాలని అన్నారు. అనంతరం విద్యార్థులచే ఎయిడ్స్ నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రామచంద్రరావు, వైద్యాధికారి సురేష్, హౌస్ సర్జన్లు, ఛైల్డ్ ఫండ్ రిసోర్స్ ఎం.రామకృష్ణ, లింకు వర్కర్ ఎం.శర్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక ప్రతినిధి పై తప్పుడు పిర్యాధు చేసిన రైస్ వ్యాపారి కృష్ణపై చర్యలు తీసుకోవాలి

## జర్నలిస్ట్ సంఘాలు



గాజువాక: నేషనల్ న్యూస్ ఎక్స్‌ప్రెస్ ఎడిటర్ కొయిలాడ పరశురామ్‌పై గాజువాక పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేసిన బియ్యం వ్యాపారి కృష్ణపై చర్యలు తీసుకోవాలని గాజువాక జర్నలిస్టుల సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేసారు. ఈ మేరకు గురువారం జర్నలిస్టు సంఘాల ప్రతి నిధులు గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేస్తూ వినతి పత్రాన్నిచ్చారు. అనంతరం స్టేషన్ బయట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర జర్నలిస్టుల సంఘం ప్రతినిధి జర్నలిస్టు రాము మాట్లాడుతూ ఈ మద్యకాలంలో జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టేందుకు అక్రమార్కులు బరితెగించారని ఆవేదన వ్యక్తం చేసారు. వారి చేసిన చీకటి వ్యాపారాలు, అక్రమాలు, దోపిడీలు,సంఘ విద్రోహచర్యలు, తప్పుడు పనులను పత్రికల్లో ప్రచారం చేసిన జర్నలిస్టులపై దాడులు చేయడం అమానుషమని అన్నారు. గాజువాక ప్రాంతానికి చెందిన బియ్యం వ్యాపారి కృష్ణ చేస్తున్న అక్రమ బియ్యం వ్యాపారాన్ని బయట పెడుతూ పత్రికల్లో కథనం రాసిన ఎడిటర్ పరశురామ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసి తప్పుడు కేసును బనాయించడం దారుణమని అన్నారు. అంతేకాకుండా పరశురామ్‌పై దాడి చేసి కెమెరా ధ్వంసం చేసి, చంపుతానని బెదిరించడం దారుణమని, దీనిపై తక్షణమే స్పందించాలని, కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసారు. తప్పుడు పిర్యాదు చేసిన కృష్ణపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేసాయి. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఓ.ప్రసాద్, గిరిబాబు, శేషుబాబు, రామరాజు, పెదిరెడ్ల ప్రకాష్ తదితరులున్నారు.

# భక్త ప్రహ్లాద అనుభవం మరవలేనిది

## సీనియర్ నటి రోజారమణి



సింహాచలం : సింహాద్రిపై కొలువై ఉన్న వరహాలక్ష్మీనృసింహ స్వామివారిని ప్రముఖ సీనియర్ నటి రోజారమణి చక్రపాణి దంపతులు గురువారం దర్శించుకున్నారు. ముందుగా వీరు కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. బేడా ప్రదక్షణ చేసి స్వామివారికి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. సహాయ కార్యనిర్వాహణాధికారి ఆర్వివిఎస్స్ ప్రసాద్ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తరువాత ఆలయ ప్రాంగణంలో ఉన్న ప్రహ్లాద విగ్రహానికి తులసీ మాల వేసి ప్రణామం చేశారు. పిదప ఆమె మాట్లాడుతూ మేము 50 సంవత్సరాల క్రితం భక్తప్రహ్లాద చిత్రంలో ప్రహ్లాదునిగా నటించటం మా పూర్వజన్మ సుకృతం అన్నారు. మాకు షార్ట్ ఫిలిమ్స్ తీయాలని కోరిక ఉందన్నారు. 'జీవము నీవే కదా.. దేవా' అంటూ భక్తప్రహ్లాద చిత్రంలో అలరించిన చిన్నారిని నేటికీ మరవలేను అన్నారు. ఆ చిన్నారి బాలుడు కాదు, బాలిక అని తెలియడంతో అందరూ నివ్వెరపోయారు. నటనతోనే గాక 500 సినిమాలకు డబ్బింగ్ ఆర్టిస్టుగా కూడా ప్రతిభను చాటిన మహిళామణి రోజా రమణి. నాకు ఇటీవల బాగా నచ్చిన సినిమాల్లో పెళ్లిచూపులు అంటే నాకు ఇష్టం. అంటే ఆ సినిమా హిట్ అయిందని నేను అనడం లేదు. ఆ కాన్సెప్ట్ కొత్తగా, డిఫరెంట్‌గా అనిపించిందన్నారు.